వరుసగా నాలుగో ఏడాది..
"జగనన్న చేదోడు"
రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో నేడు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వరుసగా నాలుగో ఏడాది..
"జగనన్న చేదోడు"
నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఈ 4 ఏళ్లలో కేవలం ఈ పథకం ద్వారా మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 1,252.52 కోట్లు..

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం : fb.com/vaartha

PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

19-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 260, పేజీలు : 08+4 వెల : 6.50

బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు.. సమాజానికి బ్యాక్ బోన్ క్లాస్ అని నిండు మనసుతో నమ్మి, మనసా, వాచా, కర్మణా ఆచరిస్తూ రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ల జీవితాల్లో మార్పు రావాలని, వారు మిగతా ప్రపంచంతో పోటీపడి ఎదగాలని వారికి చేదోడునిస్తూ ...

వరుసగా నాలుగో ఏడాది..

# "జగనన్న చేదోడు"

రాష్ట్ర వ్యాప్తంగా 3,25,020 మంది అర్హులైన రజక, నాయీ బ్రాహ్మణ, టైలర్ అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు రూ. 325.02 కోట్ల ఆర్థిక సాయాన్ని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో నేడు బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి...

షాపులున్న రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు ఏటా రూ. 10,000 చొప్పున సాయం.. నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఇప్పటికే ఒక్కొక్కరికి రూ. 40,000 వరకు ఆర్థిక సాయం అందించిన జగనన్న ప్రభుత్వం..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

నేడు అందిస్తున్న సాయంతో కలిపి ఈ 4 ఏళ్లలో కేవలం ఈ పథకం ద్వారా మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 1,252.52 కోట్లు..



1,80,656 మంది టైలర్లకు ఈ విడత సాయంగా రూ. 180.66 కోట్ల లబ్ధి..



39,813 మంది నాయీ బ్రాహ్మణులకు ఈ విడత సాయంగా రూ. 39.81 కోట్ల లబ్ధి..



1,04,551 మంది రజకులకు ఈ విడత సాయంగా రూ. 104.55 కోట్ల లబ్ధి..

లంచాలకు, వివక్షకు తావు లేకుండా అత్యంత పారదర్శకంగా, గ్రామ/వార్డు సచివాలయాల్లో అర్హుల జాబితా డిస్ ప్లే చేసి, సోషల్ ఆడిట్ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక..

ప్రతి ఒక్కరికీ అర్హత ఉంటే మిస్ కాకుండా సాయం అందాలని తపన పడుతున్న జగనన్న ప్రభుత్వం..

అర్హులై ఉండి పొరపాటున, ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి కూడా మరో అవకాశం కల్పిస్తూ జూన్, డిసెంబర్ లలో లబ్ధిని అందజేస్తున్న జగనన్న ప్రభుత్వం..

జగనన్న చేదోడు పథకం క్రింద ఇప్పటి వరకు అందించిన లబ్ధి..

| సంవత్సరం | లబ్ధిదారుల సంఖ్య | సాయం (రూ. కోట్లలో) |
|---|---|---|
| 2020-21 | 2,98,122 | 298.12 |
| 2021-22 | 2,99,225 | 299.23 |
| 2022-23 | 3,30,145 | 330.15 |
| 2023-24 | 3,25,020 | 325.02 |
| మొత్తం | | 1,252.52 |

"జగనన్న చేదోడు" కి సంబంధించి సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్

వెనుకబడిన తరగతుల సంక్షేమం - జగనన్న ప్రభుత్వ లక్ష్యం...

శ్రీ. చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు

గమనిక: "జగనన్న చేదోడు" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 19 అక్టోబర్, 2023 నాడు ఉదయం 10 గంటలకు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బటన్ నొక్కి ఆర్థిక సాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

19-10Pg3exHMNWJQEB:Layout 1 19/10/23 12:46 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం fb.com/vaartha

PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

19-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 260, పేజీలు : 08+4 వెల : 6.50

ఎస్పీనేత ఆజంఖాన్‌కు ఏడేళ్ల జైలు శిక్ష

గగన్‌యాన్ ప్రయోగానికి ముందుగా కీలక పరిశోధన



హరినాథ్ నూనెపల్లి కిరణ్మయి మండవ సుమతి జగడం న్యాయపతి విజయ్

### హైకోర్టుకు నలుగురు
## అదనపు జడ్జిలు
### రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు18, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి హైకోర్టుకు నూతనంగా నలుగురు అదనపు న్యాయమూర్తులను రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ నియమించారు. హరినాథ్ నూనేపల్లి,.కిరణ్మయి మండవ,సుమతి జగడం, న్యాయపతి విజయ్‌లు హైకోర్టు నూతన అదనపు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు. ఎపి హైకోర్టులో న్యాయమూర్తులుగా వున్న వీరినిసుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలిజియం సిఫార్సు చేసింది. ఇప్పుడు ఆ నలుగురు అదనపు న్యాయ మూర్తులుగా నియమితుల య్యారు. ఎపి హైకోర్టులో 37 మంది న్యాయమూర్తుల నియామక అవకాశం ఉండగా,ఇప్పటికి 27మంది జడ్జీలు ఉన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి2023న హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి తన ఇద్దరుసహచర సీనియర్‌న్యాయమూర్తులతో కలిసి నలుగురు ≫2

## బ్రిజేష్ ట్రిబ్యునల్‌పై
# 'సుప్రీం'కు ఎపి



### నీటి పంపకాల కొత్త విధివిధానాలను సవాల్ చేసిన రాష్ట్రం
### అభ్యంతరాలపై ప్రధాని మోడీకి లేఖరాసిన సిఎం జగన్
### జలవనరులపై న్యాయబద్ధంగా వ్యవహరించాలని వినతి

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌పై ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.కేంద్రం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కొత్త విధానాలను ఖరారు చేస్తూ నిర్ణయంతీసుకుంది,ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సుప్రీంకోర్టు పిటిషన్‌ను దాఖలు చేసింది,ఈ పిటిషన్ సుప్రీం కోర్టు విచారణకు స్వీకరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాకు కృష్ణానదీ జలాల పంపిణీ కేటా యింపులకు సంబంధించి జస్టిస్ బ్రిజేష్ కుమార్ నేతృత్వంలోని కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ)-2కు కొత్త విధి విధానాల (టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్)ను కేంద్రం జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేడబ్ల్యూడీటీ-1 (బచావత్ ట్రిబ్యునల్) కేటాయించిన 811 టీఎంసీలతో పాటు, పోలవరం ప్రాజెక్టు నుంచి కృష్ణాకు మళ్లించే గోదావరి జలాలకుగాను, గోదావరి ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్ర ≫2

# చంద్రబాబు ఆరోగ్య స్థితిపై ఆందోళన



### హెల్త్ బులెటిన్‌ను కుటుంబ సభ్యులకు ఎందుకివ్వరు?
### లాయర్ల ములాఖత్‌ను ఎందుకు తగ్గించారు?
### మాజీ మంత్రులు కళా వెంకట్రావు, కొల్లు రవీంద్ర

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , అక్టోబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్ ఆడుతున్న వికృత క్రీడకు ఫుల్‌స్టాప్ పడాలని మాజీ మంత్రులు కిమిడి కళా వెంకట్రావు, కొల్లు రవీంద్ర అన్నారు. అధికారులు ఇచ్చే మందులతో చంద్రబాబుకు ఉపశమనం లభించలేదని, చంద్రబాబు హెల్త్ బులిటెన్‌ను కుటుంబ సభ్యులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. చంద్రబాబుతో లాయర్లు రోజువారీ అయ్యే ములాఖత్‌లను కూడా తగ్గించారని, దళితులను చంపిన వారికి, శిరోముండనాలు చేసిన వారికి ఇష్టానుసరంగా ములాఖత్‌లకు అవకాశం ఇస్తున్నారని మండిపడ్డారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబుతో బుధవారం లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర కారాగారంవద్ద కళా వెంకట్రావు, కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. కళా వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై మాకు ఆందోళన ఉందని చంద్రబాబుకు చేసే వైద్యపరీక్షలు, డాక్టర్లు ఏం సలహాలు ఇచ్చారో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని భువనేశ్వరి ఇటీవల అధికారులకు లేఖ కూడా రాశారన్నారు. చంద్రబాబు వైద్య నివేదికను వ్యక్తిగత డాక్టర్లకు పంపిస్తే పాత మందులకు మార్పులు చేర్పులు చేస్తే గాని పరిస్థితి మారుతుందేమో చూడాలి. వైద్య నివేదికలు ఇవ్వకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. తప్పుడు కేసులు, తప్పుడు ఆరోపణలతో 40 రోజులుగా చంద్రబాబును జైల్లోపెట్టారు. 40 రోజులుగా ఒక్కఆధారం కూడా కోర్టులకు చూపించలేదు. ప్రజాస్వామ్యంలో పాలకులు ఉండే విధంగా జగన్ ఉండటం లేదు. ఈ ప్రభుత్వంలో ఎవరికీ స్వేచ్ఛ లేదు. జైళ్ల శాఖ డిఐజీ ప్రభుత్వాన్ని మెప్పించేలా మాట్లాడుతున్నారు. పోలీస్ వ్యవస్థలకు కొన్ని విలువలు ఉంటాయి. వాటికి అనుగుణంగా నడుచుకోవాలి. జగన్ వ్యవస్థలను చేతుల్లో పెట్టుకుని పోలీసులను పావులా వాడుకుంటున్నారని విమర్శించారు. డాక్టర్ల నివేదికను వెంటనే కుటుంబ సభ్యులకు ఇవ్వాలి. ఆరోగ్య నివేదిక డాక్టర్లు ఇవ్వకుండా .. పోలీసులు ఎందుకు ఇస్తున్నారు. చంద్రబాబు వైద్య నివేదికలు ఎప్పటికప్పుడు కుటుంబ సభ్యులకు అందించాలని కళా వెంకట్రావు డిమాండ్ చేశారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి చూస్తే బాధగా ఉంది. 14 ఏళ్లు సిఎంగా చేసిన వ్యక్తి పట్ల ఇష్టానుసరంగా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో కుటుంబ సభ్యులకు కూడా చెప్పరా అని ప్రశ్నించారు. లాయర్ల ములాఖత్‌ను కూడా తగ్గిస్తున్నారు. దళితులను చంపిన, శిరోముండనాలు చేసిన వారికి ఇష్టానుసరంగా ములాఖత్‌లకు అవకాశం ఇస్తున్నారు. భువనేశ్వరికి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన బిసిలను అడ్డుకున్నారు. భువనేశ్వరిని కలిసేహక్కు బిసిలకులేదా .. పోలీసులు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా? చంద్రబాబును జైల్లో పెట్టిన నాటి నుండే వైసిపి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది. చంద్రబాబుకు ఆరోగ్య పరంగా ఏదన్నా అయితే జగనేదే బాధ్యత అని కళా వెంకట్రావు, కొల్లు రవీంద్రలు హెచ్చరించారు.

### కొల్లు రవీంద్ర నిర్బంధంపై
## కౌంటర్ వేయండి - హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు18, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి కొల్లు రవీంద్ర నిర్భంధంపై కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఎపి హైకోర్టు ఆదేశించింది. రవీంద్రను అక్రమంగా నిర్భందించారంటూ ఆయన సతీమణి నీలిమ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై హైకోర్టు విచారణ జరిగింది.ఫిర్యాదుదారు తరపున న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు.కొల్లు రవీంద్రను పోలీసులు కొన్ని గంటల పాటు అక్రమంగా నిర్బంధించారని శ్రీనివాస్ న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్ళారు.కొల్లు రవీంద్రపై కేసులు నమోదు చేసినట్లు హైకోర్టుకు పోలీసులు తెలిపారు. నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించినా ఆయన తీసుకునేందుకు నిరాకరించారన్నారు. దీంతో పెద్దనేరాలకే 151 నోటీసు ఇవ్వాలి కదా అని పోలీసులను ఈ సందర్భంగా న్యాయస్థానం ప్రశ్నించింది. పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ఆదేశించింది. దసరా సెలవుల తరువాత దీనిపై విచారణ చేస్తామని హైకోర్టు తెలిపింది.

### శిశుమరణాలు తగ్గించేందుకు
## గట్టి చర్యలు
### -సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శిశుమరణాలను పూర్తి స్థాయిలో తగ్గించేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించే దిశలో కార్యచరణ కొనసాగాలన్నారు. పౌష్టికాహారంలోపం, రక్తహీనత ఉన్న చిన్నారులను గుర్తించి వారివిషయంలో తగిన పోషణను ఇవ్వాలన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటిని జల్లెడపట్టి రక్తహీనత, పౌష్టికాహరలోపం ఉన్నవారిని వైద్యఆరోగ్యశాఖ గుర్తిస్తుందన్నారు. వారికి మందులు, ఇతరత్రా ఆ శాఖ ద్వారా అందినప్పటికి, వెంట, వెంటనే వారి పోషణ విషయాన్ని స్త్రీసంక్షేమ శాఖ గుర్తించాలన్నారు.సంపూర్ణపోషణ్ ద్వారా వారికి మంచి ఆహారం అందాలన్నారు,మహిళాభివృద్ధి,శిశుసంక్షేమంపై సిఎంజగన్ తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. అంగన్ వాడీలు చిన్నారులకు భవిష్యత్తు దిక్సూచులుగా రూపొందించినట్లు చేసారు. చిన్న వయస్సులోనే పిల్లలు అత్యున్నత,నాణ్యమైన విద్యా అవగాహనకు అవకాశంకల్పిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలోనే రాష్ట్రంలోని అంగన్‌వాడీలను ఫౌండేషన్ స్కూళ్లగా రూపొందించామ న్నారు. ఈ క్రమంలో 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు, విద్యాంశాలను అందుబాటులోకి తీసుకుని రావడంతో పాటుగా శాశ్వత భవనాలుండే విధంగా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 45వేలఅంగన్‌వాడీ కేంద్రాలను ప్రాధాన్యతా క్రమంలో అన్ని పనులను ముందుకుకెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తిస్థాయి సిబ్బందికావాలన్నారు. ఖాళీగాఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఆయన మాట్లాడుతూ చిన్నతనంనుంచి పిల్లలకు తెలుగు,ఇంగ్లీషు మాధ్యమాలపట్ల అవగాహన కల్పించాలన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వారికి విద్య అందాలన్నారు.వర్తమాన సమాజంలో అంగన్‌వాడీ విద్యార్థులు ప్లే స్కూళ్ళలోచదివేస్టూడెంట్స్ కన్నా అవగాహన కలిగివుండాలన్నారు. అంగన్ ≫2

### చంద్రబాబు ముందస్తు బెయిలు పిటిషన్
## వచ్చే 7కు వాయిదా
### ఐఆర్‌ఆర్ కేసు

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఎపి హైకోర్టు బుధవారం విచారించింది.తదుపరి విచారణను నవంబరు7కు వాయిదా వేసింది.ఇదే అంశంపై సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్‌లో ఉంది.అందు వలన కేసుని వాయిదా వేసారు. అమరావతి రింగ్‌రోడ్డు కేసులో పిటి వారెంట్‌ను సిఐడి అధికారులు విజయవాడ ఎసిబి కోర్టు దాఖలు చేసారు. పిటి వారెంట్ విచారణపై స్టే విధిస్తూ గతంలోనే ఎపి హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.తాజాగా ఆ ఉత్తర్వులను నవంబర్7 వరకు అమలు చేయవద్దని ఆదేశించింది. చంద్రబాబు స్కిల్ స్కామ్ కేసులో నిందితునిగా ఉన్నారు. ఆయన ఈ కేసుకు సంబంధించి 40రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉన్నారు.ఈ క్రమంలో ఆయనపై సిఐడి ఐఆర్‌ఆర్ కేసులో పిటివారెంటును ఎసిబి కోర్టులోవేసింది. దీనిపై హైకోర్టును చంద్ర ≫2

### దసరా సందర్భంగా
## 23, 24న సెలవులు

**విజయవాడ, అక్టోరు18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో దసరా సెలవుల్లో ప్రభుత్వం స్వల్పమార్పులు చేసింది. విజయదశమి(తిథి ధ్వయం) పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 24వ తేదిన సాధారణ సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి బుధవారం కీలక ఉత్తర్వులు జారీ చేసారు.గతంలో 24వ తేదిన ఆప్షనల్(ఐచ్చిక సెలవు)హాలీడేగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల24న విజయదశమి రావడంతో ఈ రోజును సాధారణ సెలవుగా ప్రకటించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవోఆర్టీ నెంబరు 2047 ద్వారా ఇచ్చిన ఉత్తర్వుల్లో స్పష్టతను ఇచ్చారు.. దీంతో ఈ నెల,23,24లు సాధారణ శెలువు దినాలుగా ఉంటాయి.ఏపీ ప్రభుత్వం విద్యా సంస్థలకు ఈ నెల 14 నుంచి 11 రోజులపాటు దసరాసెలవులను ప్రకటించింది.ఈ సెలవుల్లో పాఠశాలలను నిర్వహించవద్దని తెలిపింది.లేని పక్షంలో తీవ్ర చర్యలను తీసుకుంటామని హెచ్చరించింది.

## నేడు 'సీమ'లో రైల్వే సహకార సొసైటీ ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 18 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ పాలక మండలికి నేడు సార్వత్రిక ఎన్నికలు జరుగనున్నాయి. రాయలసీమ జిల్లాతోపాటు కర్ణాటక, తెలంగాణ, తమిళ నాడు రాష్ట్రాల పరిధి వరకు విస్తరించి ఉన్న గుంతకల్లు రైల్వే డివిజన్‌లో మొత్తం 5,585 మంది సొసైటీకి సభ్యులు/ఓటర్లు ఉండగా, డివిజన్ పరిధిలో మొత్తం 21 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఒక్కో పోలింగ్ కేంద్రంలో పోలింగ్ అధికారి ఒకరు, సహాయ పోలింగ్ అధకారి ఒకరు, ఒక ప్యూన్, మరో ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది కలిపి మొత్తం ఐదుగురు చొప్పున మొత్తం 105 మంది ఎన్నికల విధులకై సిబ్బందిని నియమించారు. గుంతకల్లు సీనియర్ డిపిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెంబర్ 01లో 551 మంది ఓటర్లు ఉండగా, గుంతకల్లు స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ నెంబర్ 01లో 551 మంది ఓటర్లు ఉండగా, గుంతకల్లు స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబర్ 02లో 474 మంది, గుంతకల్లు సీనియర్ డిఎంఇ డీజిల్ షెడ్‌లో ఏర్పాటు చేసిన బూత్ నెంబర్ 03లో 387 మంది, గుంతకల్లు సిటిటిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ నెంబర్ 04లో 268 మంది, గుంతకల్లు పివే కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ నెంబర్ 05లో 279 మంది, మొత్తం 21 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 5,585 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# కేంద్ర ఉద్యోగులకు 4% డిఎ పెంపు

> **దసరా కానుకలు ప్రకటించిన మోడీ సర్కార్**
>
> **6 పంటలకు మద్దతు ధర హెచ్చింపు**
>
> **రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 18:** పండగ వేళ కేంద్ర ప్రభుత్వ,రైల్వే ఉద్యోగులతో పాటు రైతులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఎను 4 శాతం, రైల్వే ఉద్యోగాలను బోనస్ చెల్లింపులకు ప్రధాని మోడీ నేతృత్వంలో బుధవారం జరిగిన కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ మేరకు ఆమోదం తెలిపింది. గోధుమలకు కనీస మద్దుతు ధరను క్వింటాకు రూ.150 పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కేబినెట్ సమావేశం అనంతరం నిర్ణయాలను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్‌ను (డిఏ) 4 శాతం పెంచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో కేంద్ర ఉద్యోగులకు ప్రస్తుతం ఇస్తున్న డిఎ 42శాతం నుంచి 46 శాతానికి పెరగనుంది. జూలై 1 నుంచి పెరిగిన డిఎ వర్తించనుంది. 7వ వేతన సంఘం ఉద్యోగులకు, 67.95 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం చేకూరనుందని కేంద్రమంత్రి అనురాగ్‌ఠాకూర్ తెలిపారు.

**రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్**

రైల్వే ఉద్యోగులకు ఏటా ఇచ్చే ఉత్పాదకత ఆధారిత బోనస్‌కు సైతం కేంద్ర కేబినెట్ ఈ సందర్భంగా ఆమోదం తెలిపింది.2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 78రోజులకు సమానమైన వేతనాన్ని బోనస్‌గాచెల్లించనున్నారు. ఆర్‌పిఎఫ్ సిబ్బంది మినహా ట్రాక్ మెయింటెనర్లు,లోకో పైలెట్లు,ట్రెయిన్ మేనేజర్లు,స్టేషన్ మాస్టర్లు, సూపర్‌వైజర్లు, టెక్నీషియన్లు.. ఇలా అర్హులైన 11 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందుకోసం రూ.1968.87 కోట్లు వెచ్చించనున్నారు.

**రబీ పంటలకు మద్దతు ధర పెంపు, ఆరు ఉత్పత్తులకు భారీ పెంపు**

రైతాంగానికి కేంద్రప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రానున్న రబీ సీజనుకు సంబంధించి ఆరు పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతున్నట్లు ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశంలో వివిధ పంటలకు మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 2024-25 సంవత్సరానికి గాను సన్ ఫ్లవర్, కందులు, శెనగ, ఆవాలు, గోధుమ, బార్లీ పంట లకు కనీస మద్దతు ధర పెంపునకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం 2024-25 సంవత్సరానికి సంబంధించి రబీ సీజనులో గోధుమల కనీస మద్దతు ధరను 150 రూపాయలు పెంచడంతో క్వింటా ధర 2,275 రూపాయలకు చేరింది. అలాగే బార్లీ ధరను 115 రూపాయలకు పెంపుదల చేయడంతో క్వింటాల్ ధర 1,850 రూపాయలకు చేరింది. ఇక శెనగ కనీస మద్దతు ధరను 105 రూపాయలకు పెంచింది. ఈ పెంపుతో క్వింటా శనగ ధర 5,440 రూపాయలకు పెరిగింది. మసూర్ పంట మద్దతు ధర 425 రూపాయలకు పెంపుదల కారణంగా క్వింటాల్ ధర 6,425 రూపాయలకు, ఆవాల మద్దతుధర 200 రూపాయలు పెంచడంవల్ల క్వింటాల్ ధర 5,650కు చేరింది.

# ఇజ్రాయెల్‌కు అండగా ఉంటాం
### అమెరికా అధ్యక్షుడు బైడెన్.. నెతన్యాహుతో భేటీ



**టెల్‌అవీవ్, అక్టోబరు 18:** సెంట్రల్ గాజాలోని ఆసుపత్రిపై జరిగిన దాడి ఇజ్రాయెల్ చేయలేదని, అది మిలిటెంట్ల పనేనని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ఇదే విషయాన్ని చెప్పానని అన్నారు. ఆసుపత్రిపై దాడి ఘటన తనకెంతో ఆగ్రహం కలిగించిందన్న బైడెన్ హమాస్ మిలిటెంట్లపై పోరాడుతున్న ఇజ్రాయెల్‌కు అమెరికా తరఫున పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే బైడెన్ చేసిన ప్రకటనపై స్పందించిన హమాస్ అమెరికా గుడ్డిగా ఇజ్రాయెల్ వైపు మొగ్గుచూపుతోందని పేర్కొంది. గాజాలోని ఆసుపత్రిపై జరిగిన ఘటన నన్నెంతో కలచివేసింది. నా దగ్గర ఉన్న సమాచారం ఆధారంగా ఆ దారుణం వేరే బృందం చేసినట్లుగా కనిపిస్తోంది. అది ఇజ్రాయెల్ పని కాదు. హమాస్ మిలిటెంట్లు 1300 మందిని చంపారు. వారిలో 31 మంది అమెరికన్లు కూడా ఉన్నారు అని అమెరికా అధ్యక్షుడు బైడెన్ పేర్కొన్నారు. గాజాలోని ఆసుపత్రిపై దాడికి ఇజ్రాయెల్ బాధ్యత కాదని అమెరికా చెప్పడాన్ని హమాస్ తోసిపుచ్చింది. అది అవాస్తవమని, కేవలం ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకే అలా చెప్పిందని పేర్కొంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. హమాస్‌పై దాడులు జరుపుతోన్న ఇజ్రాయెల్‌పై చమురు నిషేధాన్ని విధించి అమలు చేయాలని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి హుసియన్ అమీరబ్దుల్లాహియన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ సభ్యదేశాలకు ఆయన పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ రాయబారులను బహిష్కరించడం వీటికి అదనమని చెప్పారు. ఇజ్రాయెల్, పాలస్తీనా సంక్షోభం వేళ ఒఐసి సభ్యదేశాలు అత్యవసరంగా బుధవారం సౌదీలోని జెడ్డాలో సమావేశమయ్యాయి. సెంట్రల్ గాజాలోని ఆసుపత్రిపై జరిగిన దాడిని ఐక్యరాజ్యసమితి ఖండించింది.

## త్రిపుర గవర్నర్‌గా బిజెపినేత ఇంద్రసేన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు 18:** బిజెపి సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఇదేసమయంలో ఒడిశా గవర్నర్‌గా బిజెపికి చెందిన మరో సీనియర్ నేత రఘుబర్ దాస్ నియమితులయ్యారు. నూతనగవర్నర్ల నియామకానికి సంబంధించి బుధవారం రాత్రి రాష్ట్రపతి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నల్లు ఇంద్రసేనారెడ్డి బిజెపి జాతీయ కమిటీకి ప్రత్యేక ఆహ్వానితుడుగా ఉన్నారు. ఇంతకు ముందు 2014లో బిజెపి జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా పనిచేశారు. 1999లో అసెంబ్లీలో బిజెఎల్పీ నేతగా పనిచేశారు. 1983లో, 1985లో 1999లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. నల్లు ఇంద్రసేనారెడ్డి తెలంగాణలోని సూర్యాపేట జిల్లాకు చెందిన వారు.

వార్త

కాగితం మీద రాసింది చెరపగలం కాని,
మాటలను వెనక్కు తీసుకోలేం.

-హార్స్

# జలవివాదాలు సృష్టించొద్దు!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం, ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం,పూర్తిచేయడం సామర్థ్యం. ఇందులో అవగాహనారాహిత్యంతో ఎక్కడ లోపం జరిగినా ఫలితాలు దారుణంగా ఉంటాయి. అందులోనూ కీలకపదవుల్లో ఉన్నవారు కోట్లాది మందికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపడంలో తొందరపాటుతోనో, పొరపాటుతోనో లేక కావాలని పక్షపాతంతో నిర్ణయాలు తీసుకుంటే జరిగే పరిణామాలు ఊహకందవు. అందుకే గతంలో పాలకులు కొన్ని కీలకవిషయాల్లో ఎంతో దూరదృష్టితో అన్ని కోణాల్లో సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకునేవారు. మిగిలిన సమస్యలు ఎలావున్నా నీటి విషయంలో మాత్రం ఎన్నోజాగ్రత్తలు తీసుకొని అడుగులు వేసేవారు.తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత గోదావరి, కృష్ణా నదీజలాల సమస్య పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం నాన్చినాన్చి యేళ్లతరబడి పెండింగ్‌లో పెట్టి సమస్యను జటిలం చేస్తున్నదనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఇటీవల తాజాగా నీటి విభజన సమస్యల పరిష్కారానికి తెరలేపారు. ఇందులో ఎలాంటి తప్పులు జరిగినా, జరిగినట్లు ఏ ప్రాంత ప్రజలు భావించినా విద్వేషాలు పెరిగిపోతాయి. వీటిని రెచ్చగొట్టడానికి ఎలాగో కొందరు ఉండనే ఉంటారు. ఏదిఏమైనా స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి తాగునీరు, సాగునీరు విషయంలో తెలుగు రాష్ట్రాలకు న్యాయం జరగలేదేమోననిపిస్తున్నది. ఉభయ రాష్ట్రాల్లో చిన్న,పెద్ద కలిపి నలభైనదులు పొంగి పొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల బీడుభూములున్నాయి. కోట్లాది మంది శ్రమజీవులు ఉన్నారు. బీడుభూములకు నీటిని తరలించడంలో పాలకులు గతంలో విఫలమయ్యారని చెప్పక తప్పదు. ఈ పార్టీ, ఆ పార్టీ అని లేకుండా అధికారంలో ఎవరున్నా సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారేమోననిపిస్తున్నది. దీనికితోడు పాలకుల పక్షపాతం,అవగాహనారాహిత్యం, కొందరు అధికారుల దుర్బుద్ధికారణంగా తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. ఇందులో ముఖ్యంగా తెలంగాణ, రాయలసీమ, ఆంధ్రలోని కొన్ని ఎగువ ప్రాంతాలున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగునీరు, తాగునీరు విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొంతమేరకు సమస్యకు పరిష్కారం చూపగలిగిందని చెప్పొచ్చు. అయినా ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కరవు,దుర్భిక్షం, ఆకలిచావులు, ఆత్మహత్యలతో కొన్ని ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతి పెద్ద నీటివనరు అయిన గోదావరి, కృష్ణానదులు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చిందించి ఉత్పత్తులను పెంచే శ్రమజీవులున్నా కేవలం సాగునీటి సౌకర్యాలు లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి. ఇప్పటికీ ఈ రెండు నదుల నుంచియేటా లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు పాలకుల అసమర్థతను చాటుతూ కళ్లముందే సముద్రం పాలవుతున్నాయి. మరొకపక్క వేలాది గ్రామాలు గుక్కెడు మంచినీటి కోసం అలమటిస్తున్నాయి. మరెన్నో వేలాది ఎకరాల భూమి నీరు లేక సాగుకు నోచుకోలేకపోతున్నది. ఒకనాడు వ్యవసాయ రంగంలో అత్యంత ప్రాధాన్యత వహించిన చిన్ననీటి కుంటలు, చెరువుల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. పెరుగుతున్న జనావాసాల ఆక్రమణతో అధికశాతం చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా వర్షం మీదనే ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకసారి నిండితే పండే అవకాశాలు లేవు.నిర్ణీత సమయంలో నిండితే తప్ప రైతులు బయటపడలేరు. వర్షాల పరిస్థితి ఎలావుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వరుణదేవుడు ఒక్కొక్క సారి ఒక్కో ప్రాంతంపై విరుచుకుపడి కుంభవృష్టి కురియడంతో అప్పటివరకు గుక్కెడు నీటికోసం ఎదురుచూస్తున్న చిన్ననీటి వనరులు రాత్రికిరాత్రే నిండి కట్టలు తెగి తెల్లవారేసరికి ఒట్టిపోతున్నాయి. మరికొన్ని సాగుకోసమో లేక ఇళ్లపట్టాల కోసమో ఆక్రమణకు గురై శాశ్వతంగా అదృశ్యమైపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల చరిత్రను పరిశీలించినా గతంలో చిన్ననీటి వనరులకు మనపెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. కాకతీయులు కానీ, ఆ తర్వాత వచ్చిన విజయనగరాధీశుడు శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి సాగునీటి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారు. వాననీటిని వృధాగా పోనీయకుండా మౌలిక వసతులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమపద్ధతి ద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేసేవారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న కుంటలను ఏర్పాటు చేయడం,అవి నిండితే వాటి మత్తడి ద్వారా మరో కుంటలోకి అలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటుచేశారు.వర్షాలవల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న,పెద్ద చెరువులను నిర్మించారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నా చిన్ననీటి వనరుల విషయంలో మాత్రం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శను మూటకట్టుకుంటున్నారు. రాయలసీమలోని కొన్ని ప్రాంతాలు సాగునీటి సంగతి దేవుడెరుగు మంచినీటి కోసం కూడా ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. అధికారులు సహకరించకపోతే ఎంతపెద్ద నాయకుడు ఉన్నా ఏమీ చేయలేరనేందుకు రాయలసీమ ఒక ప్రత్యక్ష ఉదాహరణగా చెప్పొచ్చు. ఏదిఏమైనా రెండు రాష్ట్రాల మధ్య నీటిసమస్యను పరిష్కరించేందుకు కేంద్రం శ్రీకారం చుట్టాలి. రెండు ప్రాంతాలకు న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలి.రాజకీయ కక్షను తీర్చుకోవడానికి నీటి వివాదాన్ని ఎగదోస్తే ఆ తర్వాత ఆర్పడం ఎవరితరం కాదు.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

మాట్లాడటం కంటే అధికంగా వినాలని, చూడాలని భగవంతుడు మనకు రెండు కళ్లు, రెండు చెవులు ఇచ్చి, నోరు మాత్రం ఒకటే ఇచ్చాడు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

ఈమధ్యకాలంలో కేంద్ర,రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు,అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తూ ఉంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలభద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై మన హృదయాల్ని తీవ్రంగా కలిచివేయకమానదు. అభం,శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకుకడుతూ ఉంటాయి.ప్రతిఒక్కరూ మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగికదాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మాన ప్రాణాలకు ఒక రక్షణ కవచంలా నిలబడితీరాలి.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### చర్యలు తీసుకోవాలి

సమాజంలో అక్రమాలు, అవినీతి వంటి పనులు జరగకుండా చూడాల్సిన పోలీసు అధికారులే అక్రమాలకు పాల్పడితే ఇక సమాజంలోఉంటున్న ప్రజలువారికి జరుగుతున్న అన్యాయాలను ఎవరితో చెప్పుకోవాలి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చింది. అధికారులందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో అన్ని పోలీసుస్టేషన్‌ల్లో సరైన సదుపాయాలు కల్పించింది.వేలకుపైగా జీతాలు తీసుకుంటూ కూడా కొంత మంది పోలీసు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూమామూళ్లను తీసుకుంటున్నారు.ఇప్పటికీ కొన్నిస్టేషన్లలో అధికారులకు డబ్బుల ఆశచూపి ఏమి తెలియని అమాయకులను దోచుకుంటున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### వాహనాల అతివేగం

వాహనదారులు అతివేగంగా డ్రైవింగ్ చేయడం వలన అనర్థాలు అనుకోని సంఘటనలు జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా మైనర్ బాలురురోడ్లపై విపరీతమైన వేగంతో వెళ్తున్నారు.నగరాలు,పట్టణాలతోపాటుగా పెద్ద పెద్దగ్రామాల్లో కూడా మండలకేంద్రాలలో కూడాట్రాఫిక్‌సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి.విద్య,వైద్య,వ్యాపారసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### షాపింగ్ మాల్స్ ఫుల్

ఇదివరకు పెద్దపెద్ద నగరాల్లో,పట్టణాల్లోఉండే షాపింగ్ మాల్స్ ఈరోజు చిన్న చిన్న పట్టణాలు ఆమాటకొస్తే కొంచెం పెద్ద పెద్ద గ్రామీణ ప్రాంతాల్లోవిస్తృతంగా విస్తరించడంతో నేటికీ భారత్‌లో చాలామంది గ్రామాల్లో నివసించడంవల్ల ఎక్కువజనాభా షాపింగ్ మాల్స్‌ బాటపడుతున్నారు. ముఖ్యంగా అన్ని వస్తువులు ఒకే చోట దొరకడం, వివిధ బ్రాండ్‌లు అందుబాటులో ఉండటం, డిస్కౌంట్ ఆఫర్ల పేరుతో షాపింగ్ మాల్స్ బాటపడుతున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, పరిశుభ్రంగా ఉండుట వలన కూడా షాపింగ్ మాల్స్ బాటపడుతున్నారు. వివిధ పండుగలు పర్వదినాలు సందర్భంగా కొన్ని వస్తువులపై భారీ రాయితీలు ప్రోత్సాహకాలుఇస్తున్నారు. డోర్ డెలివరీ వంటివి సదుపాయాలు ఉన్నాయి. వన్ ప్లస్ వన్, బై వన్ గెట్‌వన్ ఫ్రీ వంటి పలు ఆఫర్లు వినియోగదారులకు మైకం కలుగచేస్తూ అవసరం లేని వస్తువులను కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ డబ్బు విలువ తెలుసుకోవాలి.

-ఐ.పి.రావు, హైదరాబాద్

### కష్టే ఫలి

విజయం అనే మంత్రదండాన్ని భగవంతుడు మనకు అల్లా ఉద్దీన్ అద్భుత దీపంలాఒకేసారి మనకు అందివ్వడు. నిరంతర కృషి, పట్టుదల, దృఢచిత్తాన్ని బట్టి భగవంతుడు అనేక కఠిన పరీక్షలుపెడుతూ అంతిమంగా మాత్రమే మనకు విజయం అనే ఈ కిరీటాన్ని తలపై అధిష్టిస్తాడు. విజయం విజయం అంటూ వెంపర్లాడకుండా పరుగు లంకించుకోకుండా కష్టేఫలి అనే నానుడికి మనమంతా కట్టుబడి, మనమనుకున్న రంగంలో మన సర్వశక్తులు వడ్డినిరంతర సాధన చేస్తూపోతే అందుకు ఆ దేవదేవుని ఆశీస్సులు తోడైతే విజయం అనేది ఆఘమేఘాల మీద మన ఇంటి తలుపు తట్టడం తథ్యం.

-మధుపాళి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనం

భారత్ వేదికగా వన్డే ప్రపంచ కప్ జరుగుతున్న వేళ క్రికెట్ క్రీడాభిమానులకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సంతోషకరమైన వార్త ప్రకటించింది. 2028 లాస్ ఏంజెలిస్ విశ్వక్రీడల్లో టీ-20 క్రికెట్, స్క్వాష్, బేస్‌బాల్, లాక్రాస్, ఫ్లాగ్,ఫుట్‌బాల్ క్రీడాంశాలకు చోటు కల్పించింది. 1900లో తొలిసారిగా జరిగిన ప్యారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ భాగమైంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఆడుతున్న దేశాలు వందలోపే ఉన్నాయి. తాజా వన్డే ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో కేవలం 10 దేశాలు మాత్రమే పాల్గొంటున్నాయి.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కులాల వర్గీకరణ నివేదిక అమలు సాధ్యమా?

**నిజానికి జనాభా వివరాల సేకరణ సమయంలో కులాల గణాంకాలు సేకరించడం చాలా సులువైన మార్గం. కానీ కులాల వారీ గణన జరిగితే తమ అధికార పీఠాలు కదిలిపోతాయనే ఆధిపత్యకులాల నేతల భయం వల్ల జనాభా వివరాల సేకరణలో కులాలవారీగా గణాంకాలను సేకరించాలనే డిమాండ్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తెలివిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది. అయితే ఇదే సమయంలో దేశంలో అనేక రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉన్న విషయాన్ని మరిచిపో యింది. మెజారిటీ ప్రజల కోర్కెలను పరిగణనలోకి తీసుకుంటున్న బిజెపియేతర రాష్ట్రాలు కులాల గణన చేపట్టడానికి సిద్ధమవు తున్నాయి. ఈ నేపథ్యంలో ఒబిసి కులాల గణనకు బిజెపి వ్యతిరేకమని ప్రజలకు తెలిసిపోతోంది. వ్రతం చెడినా ఫలితం దక్కని చందంగా బిజెపిపాలిత రాష్ట్రాల్లో కూడా ఏదో ఒక రూపంలో కుల సర్వే చేయడం అనివార్యంగా మారింది.**



అన్నవరపు బ్రహ్మయ్య

ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) కులాల వర్గీకరణకు సంబంధించి జస్టిస్ రోహిణి కమిషన్ సమర్పిం చిన నివేదిక అమలు సాధ్యం అవుతుందా? లేక బుట్ట దాఖలవుతుందా? అనే ప్రశ్నతలెత్తుతోంది. ఒబిసి గణాంకాలు వివరాలులేకుండా రూపొందించిన నివేదికకు చట్టబద్ధత సాధ్యం అవుతుందా? ఈ నివేదిక అమలు కావాలంటే కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కావాలి. జస్టిస్ రోహిణి సమర్పించిన నివేదికను తొలుత కేంద్ర కేబినెట్‌లో, ఆ తర్వాత పార్లమెంటులో ఆమోదం పొందాలి.బిసిల గణాంకాలను సేకరించడానికి ఇష్టపడని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒబిసి వర్గీకరణ నివేదికను రికార్డులకే పరిమితం చేసే ప్రమాదం కనిపిస్తోంది. జస్టిస్ రోహిణి కమిషన్ జస్టిస్ జి. రోహిణి నేతృత్వంలోని ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) కులాల వర్గీకరణకు నియమించిన కమిషన్ ఎట్టకేలకు జులై 31న తన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖకు సమర్పించింది. ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి. రోహిణి చైర్‌పర్సన్‌గా అక్టోబరు 2, 2017న ఏర్పాటైన కమిషన్ ఈ కమిషన్ 12 వారాల్లో నివేదిక సమర్పించాల్సి ఉన్నప్పటికీ, దఫాల వారీగా 13సార్లు గడువును పెంచారు. అయినప్పటికీ కమిషన్ వర్గీకరణకు సంబంధించి పూర్తిస్థాయిలో పరిష్కార మార్గాలు సూచించలేకపోయినట్టు తెలుస్తోంది. అందుకు ప్రధాన బిసి వర్గాలకు సంబంధించి సరైన గణాంకాలు అందుబాటులో లేకపోవడమే కారణమని కమిషన్ తన నివేదికలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ జాబితాలో ఉన్న మొత్తం 2,633 ఒబిసి కులాలలో కేవలం 25 శాతం కులాల వారే 97శాతం ఉద్యోగాలు పొందినట్టుగా కమిషన్ పేర్కొంది. ఈ స్థితిలో ఒబిసి (ఇతర వెనుకబడిన కులాల)లకు సంబంధించి ప్రస్తుతం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మొత్తం 27శాతం కోటా ప్రస్తుతం జాబితాలో ఉన్న అన్నికులాలకు సమాన ఫలాలు అందేవిధంగా 1,2,3,4 సంఖ్యలతో కూడిన కేటగిరిలుగా 27 శాతం ఒబిసి రిజర్వేషన్ విభజించాలని ప్రతిపాదించారు. ఉదాహరణకి కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే విద్యాసంస్థల్లో ఉద్యోగాలు, సీట్లలో ఒబిసిలకు 27శాతం రిజర్వేషన్ అమలవుతోంది.అయితే ఈ మొత్తం రిజర్వేషన్‌లో కొన్ని కులాలు మాత్రమే అత్యధిక ఫలాలను పొందుతున్నట్టు కమిషన్ గుర్తించింది. ప్రాథమిక అంచనా ప్రకారం కేటగిరి 1లో 1,674 కుల సమూహాలు, కేటగిరి 2లో అంటే కోటా నుండి ఎక్కువ ప్రయోజనం పొందని 534 కులాలు ఉండగా, 3,4 కేటగిరీలలో వరుసగా 328, 97 కులాలు ఉన్నాయి. 3,5 కేటగిరీలలో 4వ కేటగిరి వారు అత్యల్పంగా రిజర్వేషన్ ఫలాలు అందుకుంటున్న విషయాన్ని కమిషన్ గుర్తించింది. ప్రస్తుతం 27శాతం రిజర్వేషన్లలో అత్యధిక ప్రయోజనాలను పొందుతున్న కులాలను 1వ కేటగిరిగా, ఒబిసిలలో ఆధిపత్య కులాలుగా రోహిణి కమిషన్ పేర్కొంది. కమిషన్‌కు తన నివేదికలో రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీ ఏ మేరకు జరిగిందో అధ్యయనం చేసింది. ఒబిసిలలో శాస్త్రీయంగా వర్గీకరణ




చేయడానికి అవసరమైన యంత్రాంగం, ప్రాతిపదిక, పద్ధతులు, ప్రమాణాలను నెలకొల్పడం, ఒబిసిలలో ఒకే విధమైన వృత్తులు కలిగిన ఉపకులాలను గుర్తించడం, వారి వారి సామాజిక, ఆర్థిక విద్యాస్థాయిలను అధ్యయనంచేసి ఆ మేరకు వేర్వేరు తరగతులుగా ఒబిసి కులాలను వర్గీకరించింది. రోహిణి కమిషన్ నివేదిక రూపొందించే సమయంలో 2018వ సంవత్సరానికి ముందు ఐదేళ్లలో నియమితులైన 1.3 లక్షల కేంద్ర ప్రభుత్వ ఒబిసి ఉద్యోగుల వివరాలను పరిశీలించింది. అలాగే మూడేళ్లలో ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ వంటి విద్యాసంస్థల్లో కేంద్ర విశ్వవిద్యాలయాల్లో జరిగిన ఒబిసి అడ్మిషన్లను కూడా పరిశీలించింది. ఈ సందర్భంగా వెల్లడైన అంశాలను కూడా కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. కమిషన్ తన అధ్యయనంలో 97శాతం ఉద్యోగాలు,విద్యావకాశాలు ఒబిసిల్లోని 25 శాతం కులాలకే దక్కుతున్నాయి. ఇంకా చెప్పాలంటే కేవలం పదికులాలకు 24.95 శాతం ఉద్యోగాలు అనుభవిస్తున్నాయి.ఇదే సమయంలో దాదాపు 983 కులాలకు (37శాతం) విద్య, ఉద్యోగాల్లో కనీస ప్రాతినిధ్యం లేదు. 994కులాలకు విద్య, ఉద్యోగాల్లో కేవలం 2.68శాతం ప్రాతినిధ్యమే ఉంది. అయితే ఒబిసిల జనాభా వివరాలు లేనందున ఈవిశ్లేషణ ఏ మేరకు శాస్త్రీయమైనదన్న సందేహాలు ఉన్నాయి. ఒబిసిలకు సంబంధించిన అంశాలు సామాజిక న్యాయ మంత్రిత్వశాఖకు సంబంధించిన అంశం కావడం వల్ల కమిషన్ సమర్పించిన నివేదిక రాష్ట్రపతి నుంచి కేంద్ర ప్రభుత్వం సామాజిక,న్యాయమంత్రిత్వశాఖకు చేరింది. నివేదికను ప్రభుత్వం ఇంకా బహిరంగపరచలేదు. ఈ నివేదిక సిఫార్సులు అమలు చేయడానికి ముందు చర్చలు జరపడం అవసరమని గుర్తించారు.నివేదికలోని పునర్విభజనపై రాజకీయంగా సున్నితమైన అంశాలను పరిశీలించడానికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని కూడా జస్టిస్ రోహిణి కమిషన్ పేర్కొంది.ఈ కమిషన్ సిఫార్సులు అమలుపై అనేక అనుమానాలు కలుగుతుంది. దానికి ప్రధాన కారణం ఒబిసిలకు సంబంధించిన గణాంకాలు కేంద్రప్రభుత్వం వద్ద లేకపోవడమే. ఒబిసిల జనగణనపై అఖిల భారత స్థాయిలో సర్వే చేపట్టడానికి వీలుగా బడ్జెట్ కేటాయించాలని 2018 డిసెంబరు 12న కేంద్రానికి కమిషన్ లేఖ రాసింది. 2019 జులై 30న కమిషన్ ప్రభుత్వానికి మరో లేఖ రాస్తూ తమ నివేదిక ముసాయిదా సిద్ధమైందని, అయితే కేంద్ర ఒబిసి జాబితాలో ఎన్నో అస్పష్టతలు ఉన్నాయని, వర్గీకరణ జరగడానికన్నా ముందే వాటిని సవరించాలని ఆ లేఖలో పేర్కొంది.ఈ లేఖలపై కేంద్రప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. ఒబిసి జనాభాపై స్పష్టత లేనప్పటికీ రోహిణి కమిషన్ చివరికి నివేదిక సమర్పించింది. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తెలివిగా కులాలవారీగా గణాంకాలను సేకరించడానికి ససేమిరా అంటూనే రాష్ట్ర ప్రభుత్వాలు కులాల వివరాలు సేకరించుకోవచ్చునని పేర్కొంది. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రప్రభుత్వం ప్రథమంగా బిసి కులాల గణన ప్రారంభించి పూర్తి చేసింది. ఈ సందర్భంగా కులగణన వల్ల జాతి సమైక్యత దెబ్బతింటుందంటూ కొంతమంది న్యాయస్థానాల్లో సవాలుచేశారు.అయితే ఈ సవాల్‌ను పాట్నా హైకోర్టు కొట్టివేసింది. నిజానికి జనాభా వివరాల సేకరణ సమయంలో కులాల గణాంకాలు సేకరించడం చాలా సులువైన మార్గం. కానీ కులాల వారీ గణన జరిగితే తమ అధికార పీఠాలు కదిలిపోతాయనే ఆధిపత్యకులాల నేతల భయంవల్ల జనాభా వివరాల సేకరణలో కులాలవారీగా గణాంకాలను సేకరించాలనే డిమాండ్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తెలివిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది. అయితే ఇదే సమయంలో దేశంలో అనేక రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉన్న విషయాన్ని మరిచిపోయింది. మెజారిటీ ప్రజల కోర్కెలను పరిగణనలోకి తీసుకుంటున్న బిజెపియేతర రాష్ట్రాలు కులాల గణన చేపట్టడానికి సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒబిసికులాల గణనకు బిజెపి వ్యతిరేకమని ప్రజలకు తెలిసిపోతోంది. వ్రతం చెడినా ఫలితం దక్కని చందంగా బిజెపిపాలిత రాష్ట్రాల్లో కూడా ఏదో ఒక రూపంలో కుల సర్వే చేయడం అనివార్యంగా మారింది. ●

# ఎన్నికలపై ఓటర్లలో చైతన్యం రావాలి

**కొల్లు లక్ష్మీ నారాయణ**

ప్రజాసంక్షేమ సిద్ధాంతాలతో, విధి విధానాలలో ప్రజలను పాలించేందుకు ఎన్నో పార్టీలు ఎన్నికల్లో పోటీ పడతాయి. సుభిక్షమైన పాలనను అందించాల్సిన పార్టీలు పౌరులకు ప్రజాప్రతినిధులకు మధ్య నేడు దళారీల పాత్ర పోషిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ విధించిన పరిమితికి లోబడి దొంగ లెక్కలు చూపెడుతూ అన్యాయ, అక్రమ, దోపిడీ, వారసత్వ విధానాలతో లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్న తీరు మనకు ప్రత్యక్ష నిదర్శనమే. పార్టీల వివిధ కార్యక్రమాలకు, ప్రచారాలకు, సమావేశాలకు జనసమీకరణ కీలకం. తరలింపు జనానికి ఒక్కొక్కరికి కనీసం రెండు, మూడు వందల రూపాయలే కాక మద్యం, బిర్యానీలు, తాయిలాలు పంపిణీ చేస్తుండడం బహిరంగ సత్యం. తరలింపు జనం నిజమైన ఆ పార్టీ కార్యకర్తలు కాకపోగా, ఇదే జనం మరో పార్టీ కార్యక్రమంలో ప్రత్యక్షమవటం గమనించవచ్చు. వాగ్దానం చేసినట్లు డబ్బులు, తాయిలాలను సభల ముగింపు అనంతరం పార్టీలు, అభ్యర్థులు, స్థానిక నాయకులచేత ఓటర్లకు సక్రమంగా పంపిణీ జరగనప్పుడు ఏర్పడే తగాదాలు, వివాదాలు, సంభాషణలు ప్రత్యక్ష నిదర్శనమేగాక సామాజిక మాధ్యమాల ద్వారా మనకు విదితమే. పోలింగ్‌కు మూడు, నాలుగు రోజుల ముందు ప్రతి నియోజకవర్గంలో పోటీ చేసే వివిధ పార్టీల అభ్యర్థులు తమ చేతికి మట్టి అంటకుండా పరోక్షంగా స్థానిక నాయకగణం చేత కనిష్టంగా 500 నుండి గరిష్టంగా రెండువేల రూపాయల వరకు ఓటు కోసం పంపిణీ చేస్తుండడం, తీసుకోవడం నేడు ఆనవాయితీగా మారింది. డబ్బులు, మద్యం తాయిలాల పంపిణీలో సాక్ష్యాధారాలు దొరకకుండా రాత్రికిరాత్రే తమ అక్రమ పనులు పూర్తి చేస్తున్నారు. ఒకవేళ అధికారులకు దొరికిపోయినా వారిని బతిమాలో,బెదిరించో మభ్యపెడుతున్నారు.విచ్చలవిడిగా మద్యం పంపిణీ, డబ్బులు ఖర్చుపెడుతున్న నిజాన్ని ఓటర్లే ముచ్చటించుకోవడం తెలిసిందే. సొంత పార్టీ విధివిధానాలతో, సిద్ధాంతా



లతో, జెండాలతో ఎన్నికల్లో గెలిచి అధికారం దక్కని పార్టీ అభ్యర్థులు తమ ఉనికి కోసం, పదవుల కోసం,అక్రమంగా సంపాదించిన ఆస్తుల రక్షణ కోసం అధికారం దక్కిన పార్టీలో చేరి 'పార్టీ ఫిరాయింపు'లకు పాల్పడుతున్న తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుండటమే.డబ్బు, మద్యం, అక్రమ,అవినీతి, దోపిడీల వంటి అప్రజాస్వామ్య లక్షణాలున్న నేటి రాజకీయాల్లో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని మార్పుకోరే ఒక సామాన్య వ్యక్తి, ఒక ప్రజాసేవకుడు, ఒక విద్యావంతుడు, ఒక మేధావి, ఒక ప్రజాస్వామ్యవాది పోటీ చేయాలంటే భయపడే పరిస్థితి. నేటి విశృంకుల రాజకీయాలలో గెలుపు అనే మాట కలలో కూడా రాదు. ఓటర్లు ఎక్కడున్నా, ఏం చేస్తున్నా వారి దగ్గరికి వెళ్లి అలవికాని వాగ్దానాలు, ప్రలోభాలతో కాళ్లవేళ్ల పడి ఓట్లు రాబట్టుకుని గెలుస్తున్నారు. గెలిచాక గ్రామ, మండలస్థాయి నాయకులకు, కాంట్రాక్టర్లకు, వ్యాపారస్తులకు, అండబలం, కండబలం, ఉన్నవారికి మాత్రమే ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష దర్శనం ఇస్తున్నారు. బడాబాబుల పనులకే మోక్షం. ఇక జనంలోకి వస్తే మాత్రం ప్రభుత్వ ధనాన్ని వృధాగా ఖర్చుపెడుతూ మందిమార్బలం, హంగు ఆర్భాటం, వాహనశ్రేణి (కాన్వాయి) సెక్యూరిటీ గార్డ్‌లతో కండబలం, ధనబలం రాజకీయాలుగా మారిన తీరు మాత్రం ప్రజాసేవను దూరం చేసి స్వార్థం, అవినీతి, దోపిడీ, అక్రమ రాజకీయాలకు పునాది వేస్తుంది. ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని, ప్రజాసేవలో సరైన పనితీరు, బాధ్యత లేకుండా పారదర్శకతలేని అప్రజాస్వామ్య విధానాలకు పాల్పడే ప్రజాప్రతినిధులను ఐదేళ్లకి ఒకమారు ప్రజలు తమ విలువైన ఓటుద్వారా మార్చే అవకాశాన్ని ఉపయోగించుకోకపోవడం ప్రజాస్వామ్యపునాదులకు ప్రమాదకరం. తాయిలాలకు ఓటును అమ్ముకునే ప్రజలకు తాము ఎన్నుకున్న ప్రతినిధులను ప్రశ్నించేహక్కును కోల్పోవడం ప్రజాస్వామ్యానికి విఘాతం.కుల,మత, వర్గాలకు తాయిలాలకు తలొగ్గి ఎంతో శక్తివంతమైన ఓటును అమ్ముకోవడం, ప్రజాసంక్షేమ పాలకులను ఎన్నుకోకపోవడం ప్రజాస్వామ్య పునాదులకే పెను ప్రమాదం. ప్రజలే అసలైన రాజ్యాంగ సంరక్షకులు, సార్వాభౌములు అన్న స్ఫూర్తితో ముందడుగు వేస్తేనే ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పరిఢవిల్లుతుంది.

# పాత పెన్షన్ విధానం అమలు జరిగేనా?



వాసిలి సురేష్

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలు ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లపై గురి పెట్టాయి. వాళ్ల డిమాండ్లను మేనిఫెస్టోలో పెట్టి ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఉద్యోగులు కూడా తమ ప్రధాన డిమాండ్ అయిన పాత పెన్షన్ విధానంపై ప్రకటన ఇప్పించుకోవాలని చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో కొంత నిరాశ నెలకొని ఉంది. సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులంతా ఏ పార్టీ ఓపిఎస్‌ను మేనిఫెస్టోలో పెడుతుందో ఆ పార్టీవైపు ఉండాలని సూత్రపాయంగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణా రాష్ట్రంలో దాదాపు రెండున్నర లక్షలమంది వరకు ఉన్న సిపిఎస్ ఉద్యోగుల ఓట్లు అన్ని పార్టీలకూ కీలకంగా మారుతున్నాయి. అందుకే అన్నిపార్టీలు పాతపెన్షన్ పథకం అమలు చేయాలన్న డిమాండ్లకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. అధికారంలోకి రాగానే సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేస్తామని, ఈ అంశాన్ని మేనిఫెస్టోలో చేరుస్తామని ఇదివరకే కాంగ్రెస్‌పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బిఆర్ఎస్ కూడా సిపిఎస్ రద్దుపైన, ఏదైనా నిర్ణయం తీసుకోవచ్చని ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ సిపిఎస్ రద్దు, ఓపిఎస్ అమలుపై కమిటీ వేసి అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ ఆథారిటీ చట్టంలో ఈ విషయాన్ని చేర్చారు. దీంతో రాష్ట్రంలో బిజెపి మినహా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకే ఓపిఎస్ రద్దు అవకాశం ఉందని ఉద్యోగులు చెబుతున్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే సిపిఎస్‌ను రద్దుచేశాయి. ఇక తమిళనాడు ఎన్‌పిఎస్ ఖాతాకు ఒక్కపైసా కూడా జమ చేయడంలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఓపిఎస్ కోసం ఉద్యోగులు చాలా ఏళ్లుగా పోరాటం చేస్తున్నారు. పాత, కొత్త అందరు ఉద్యోగులు కలిస్తే మొత్తం ఓపిఎస్ కోరుకునే వాళ్ల సంఖ్య మూడులక్షల వరకు ఉంటుంది. రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఉన్న ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. సిపిఎస్ వద్దని పాత పెన్షన్ స్కీమ్‌విధానాన్నే తమకు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క సిపిఎస్‌ను రద్దుచేస్తున్న రాష్ట్రాలసంఖ్యక్రమేణా పెరుగుతుండడంతో తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే




సిపిఎస్ కింద ఉన్న రెండు లక్షల మందికిపైగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లు అధికార పార్టీపై ప్రభావం చూపే అవకాశముందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్‌లలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేశాయి. ఇటీవల ఎన్నికలు జరిగిన కర్ణాటకలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్‌నురద్దు చేస్తుండడంతో తెలంగాణలో కూడా సిపిఎస్ రద్దు చేయాలని ఉద్యోగులు ఒత్తిడి చేస్తున్నారు.నిజానికి సిపిఎస్‌ను రద్దు చేసుకునే అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం వీలుకల్పిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రాల ఉద్యోగుల కోసం కేంద్రం 'నేషనల్ పెన్షన్ సిస్టం (ఎన్‌పిఎస్), సిపిఎస్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది.2004 జనవరి 1 తర్వాత నియమితులైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పిఎస్‌ను కేంద్ర పెన్షన్లు, పెన్షనర్ల సంక్షేమ శాఖ వర్తింపచేసింది. ఈ విధానాన్ని రాష్ట్రప్రభుత్వం కూడా అన్వయించుకుంటూ 2014 ఆగస్టు 23న జీవోను జారీచేసింది. దీంతో2004 సెప్టెంబరు1 తర్వాత నియమితులైన రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకు సిపిఎస్ విధానం అమలవుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని 3.28 లక్షల మంది ఉద్యోగులు ఉండగా, సిపిఎస్ కిందే రెండు లక్షల మంది ఉద్యోగులున్నారు. అటెండర్ నుంచి గ్రూపు-1 అధికారుల వరకు సిపిఎస్ కింద ఉన్నారు. దీనిని రద్దు చేయాలంటూమొదటి నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. సిపిఎస్ విధానం వల్ల తమకు పాతపెన్షన్ విధానంలో ఒనగూరిన యాభైశాతం పెన్షన్, కుటుంబసభ్యులకు ముప్పైశాతం పెన్షన్ రూ.16 లక్షల గ్రాట్యుటీ, కమ్యూనికేషన్ వంటి సౌకర్యాలను ఉద్యోగులు కోల్పోతున్నారు. నిజానికి పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) కింద ఉద్యోగి పదవీ విరమణ చేయగానే ఆఖరి నెల వేతనంలో యాభైశాతం మొత్తాన్ని ప్రతినెలా పెన్షన్ కింద చెల్లిస్తారు. సిపిఎస్ కింద ఈ సౌకర్యం లేదు. ప్రస్తుతం సిపిఎస్ కింద ఉద్యోగి వేతనం, డిఏల నుంచి పదిశాతం, ప్రభుత్వం నుంచిమరో పది శాతం సొమ్మును కలిపి నేషనల్ పెన్షన్ స్కీం ట్రస్టులో జమ చేస్తున్నారు. ఉద్యోగికి కేటాయించిన పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ నెంబర్‌లో ఈ సొమ్ము జమ అవుతుంది. ఉద్యోగి పదవీ విరమణ పొందే వరకు జమ అయిన మొత్తం నుంచి అరవై శాతం డబ్బును మాత్రమే ఉద్యోగికి నగదుగా చెల్లిస్తారు.మిగతా నలభై శాతం డబ్బును షేర్ మార్కెట్‌లో పెడుతున్నారు. వచ్చే లాభాన్ని నెలవారి పెన్షన్‌కింద రిటైర్డు ఉద్యోగికి చెల్లిస్తున్నారు. షేర్‌మార్కెట్ నష్టాలను చవిచూస్తే అవే నష్టాల మొత్తాన్ని ఉద్యోగి డబ్బులనుంచి కట్ చేసుకుంటున్నారు.అందుకే ఈ సిపిఎస్ నష్టదాయకంగా ఉందని, దానిని రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలంటూ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేశారు. కాబట్టి తెలంగాణలో రాబోవు ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లు సిపిఎస్‌ను రద్దుచేయాలి. సిపిఎస్ వల్ల ఉద్యోగులకు నష్టమే తప్ప లాభంలేదు.పాతపెన్షన్ విధానమే రిటైర్ అయిన తర్వాత అన్నం పెడుతుంది. సిపిఎస్‌ను రద్దు చేస్తే ప్రభుత్వానికి ఉద్యోగులనుంచి మరింత ఆదరణ,అభిమానాలు పెరుగుతాయి.●

# సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:
తనకల్లు మండలం ఎన్‌హెచ్-205 రోడ్డు నుండి గంగసానిపల్లి వరకు రూ. 39.50లక్షల రూపాయలతో, ఎన్‌హెచ్-205 రోడ్డు నుండి నారేవాండ్లపల్లి వరకు రూ. 31 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్లును కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నేడు మనం రూ. 70.50లక్షల రూపాయలతో 100 సంవత్సరాల మన్నిల కలిగిన సిమెంట్ కాంక్రీట్ రోడ్లును నిర్మించుకున్నామన్నారు. దశాబ్దాల కాలం నుండి కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను నిర్మించామన్నారు. ఈ రహదారుల ద్వారా ప్రజలకు అత్యవసర సేవలు 108,104 వాహనాలను అందుబాటులోకి తీసు కొచ్చామన్నారు. జగనన్న ఆనాడు చేప్పిన మాట ప్రకారం తన తండ్రి ఆశయాలను దృష్టిలో ఉంచుకొని వారి కంటే రెండు అడుగులు ముందుకేసి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారన్నారు. కులం, మతం, వర్గం, పార్టీ అనే బేధం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తూ గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా లబ్దీదారుని ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందజేయడం జరుగుతుంటే వీటన్నింటనీ చూసి ఓర్వలేని కొందరు దుష్టులు జగనన్నపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని, ఒక అబద్దాన్ని పదే పదే చెబుతూ నిజం చేయాలని చూస్తున్నారన్నారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని గతంలో చేసిన పాపాలకు నిదర్శనంగా చంద్రబాబు నాయుడు నేడు అనుభవిస్తున్నారని, వాటిని కప్పిపుచ్చేందుకు లాయర్లకు వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారన్నారు. ఎన్ని పన్నాగాలు పండినా చట్టం ముందు తప్పించుకునే పరిస్థితి లేదని తెలిపారు. మరి ఈనాడు ఏ గ్రామానికి వెళ్ళినా జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోందని, వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు 2024 ఎన్నికలలో అభివృకే పట్టం కడతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

# వేములపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, అక్టోబర్ 18 ప్రభాతవార్త
మండలంలోని వేములపాడు గ్రామంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, తహశీల్దార్ అలెగ్జాం డర్ ఆధ్వర్యంలో జగనన్న ఆరో గ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి బడుగు, బలహీనవర్గాల పేదలకు అన్ని రకాల ఆరోగ్య సదుపా యాలు కల్పించాలన్న ఆశయంతో ఈ కార ్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయ న తెలిపారు. చిన్నపాటి జబ్బుల నుండి శస్త్ర చికిత్సల వరకు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష ఉపయోగపడుతుందని పేదలు ఈ కార ్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, మాజీ జెడ్పిటిసి వెంకట రామిరెడ్డి, సర్పంచు ఓంకారమ్మ, నగరూరు బ్రహ్మ నందరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సాంబ శివుడు, టివి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా తీర్థం పుచ్చుకున్న తేదేపా నాయకులు



ఎమ్మెల్యే సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్న టిడిపి నాయకులు

యాడికి, అక్టోబర్ 18 ప్రభాతవార్త
మండలంలోని కోనఉప్పల పాడు గ్రామంలో బుధవారం తేదేపా వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నా యుడు, మాజీ జెడ్పిటిసి వెం కటరామి రెడ్డిల ఆధ్వర్యంలో ఒంటెద్దు కేశవరెడ్డి, కులశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, మరికొన్ని కుటుంబాల వారు వైసిపిలో చేరారు. జె.సి కుటుంబానికి ముఖ్యఅనుచరుడైన చవ్వా గోపాల్‌రెడ్డికి స్వయాన బంధువులు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి, జగదీశ్వ ర్‌రెడ్డి, కోనా బ్రదర్స్, బాల రంగయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 18, ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఏడిసిసి బ్యాంకు మేనేజర్ అర్చన ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కలిగిం చారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు నోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు, సూపర్‌వైజర్ బ్రహ్మాచారి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవళ్లికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు బ్యాంకు అందించు సేవల గురించి తెలియచేశారు. అలాగే ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నా మన్నారు. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై ఎక్కువ ఇస్తున్నామన్నారు. రైతులకు పంట రుణాలు, బంగారు రుణాలు త్వరిగతిన మంజూరు చేస్తున్నామన్నారు. కనుక ప్రజలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. గతంలో బ్యాంక మేన్‌జర్‌గా విధులు నిర్వహిస్తున్న మేనేజర్ కుసుమకుమారి మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్యానికి భరోసా

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 18, ప్రభాతవార్త : సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తోందని వైద్యాధికారి డాక్టర్ భానుప్రకాష్ అన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం సచివాలయ పరిధిలోని నల్లగుట్లపల్లిలో బుధవారం జగననన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కంటి జబ్బులు, చూపు మందగించిన వారికి కంటి వైద్య నిపుణులు డాక్టర్ బాలజీ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి ఉచిత కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు భానుప్రకాష్, డాక్టర్ కమల్‌రోహిత్, డాక్టర్ బాలాజీ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ వరలక్ష్మి, సర్పంచ్ శకంర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రెడ్డెప్పతో పాటు సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి - తహశీల్దార్ మునివేలు

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహశీ ల్దార్ మునివేలు పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణ సమీపంలోని సివి రామన్ ఇంజనీరి ంగ్ కళాశాల లో బుధవారం ఓటు హ క్కు నమోదు - అందరి బాధ్యత అనే అంశంపై తహశీల్దార్ మునివేలు విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లా డుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకో వాలని, ఓటు హక్కు పొందడం సామాజిక బాధ్యతని, ఓటు హక్కు యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఇది ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఇందుధర్‌రెడ్డి మాట్లాడుతూ సిస్టమ్యాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (ఎస్‌విఇఇపి) ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ఓటు హక్కు ద్వారానే మంచి ప్రభుత్వాన్ని ద్వారా మంచి సమాజాన్ని తయారు చేసుకునే అవకాశం వుంటుందని, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటు మాత్రమే అని తెలియచేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు నాటికలు (స్కిట్స్) ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ సమన్వయకర్త ఎం.అశోక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహశీల్దార్ మునివేలు

# నీటి వాటాలు ఎంతనో తేల్చండి - జె.సి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త
నీటి వాటాలు ఎంతనో తేల్చాలని మున్సి పల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇటీవల హెచ్‌ఎల్‌సి కార్యనిర్వాహక ఇంజనీర్ పత్రికా ముఖంగా హెచ్‌ఎల్‌సికి 16.097 టిఎంసిల నీటిని కేటాయించినట్లుగా తెలియచేయడం జరి గిందన్నారు. అంతేకాకుండా ఆయకట్టుకు నీరు ఇవ్వడంలేదని స్పష్టం చేశారు. దీనికి సంబ ంధించి జె.సి ప్రభాకర్‌రెడ్డి హెచ్‌ఎల్‌సి డివిజన్ ఎస్ఇకి లేఖ వ్రాశారు. 16.097 టిఎంసిల నీటిలో దక్షిణకాలువకు (పెద్ద వడుగూరు మండలానికి వచ్చే కాలువ) ఎంత నీటిని విడుదల చేశారు, ఉత్తర కాలువకు ఎంత నీటిని విడుదల చేశారు అన్నది సమాధానం చెప్పాలంటూ జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు.



జె.సి ప్రభాకర్‌రెడ్డి

# రబీలో సాగుకు సిద్ధం కండీ

## - ఏడిఏ సత్యనారాయణ



శిక్షణా కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బందితో చర్చిస్తున్న ఏడిఏ

నంబులపూలకుంట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:
రబీ సీజన్ ప్రారంభం అవుతుండటంతో సాగు చేయవలసిన పంటల ప్రణాళిక మరియు సాగు పద్ధతులపై ఏడిఏ సత్యనారాయణ మండలంలో ఉన్న ఆర్‌బికే సిబ్బందితో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బోర్ల క్రింద సాగుకు అనుకూలమైన వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న మొదలగు పంటలు ఈ రబీ సీజన్‌లో సాగుకు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. అలాగే శాఖాపరమైన పథకాలైనటువంటి పొలంబడి, కౌలు రైతులు ఆర్‌బికేల ద్వారా ఎరువుల విక్రయం, పియం కిసాన్ మొదలగు పథకాలపై చర్చించడం జరిగింది. అలాగే ఖరీఫ్ 2023 సంబంధించి ఈ క్రాప్ మరియు ఈకెవైసి ఎన్‌పికుంట మండలం 100శాతం పూర్తి చేశారని వారిని కొనియాడారు. అలాగే మండలంలో కౌలు రైతులకు లోన్‌లు ఇప్పించుట కొరకు రెక్కమాను ఏపిజిబి మేనేజర్ వారితో కలిసి చర్చించడం జరిగిందని ఏడిఏ సత్యనారాయణ తెలిపారు.

# శ్రీమహాగౌరి అలంకారంలో కన్యకాపరమేశ్వరి

యల్లనూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని అమ్మవారిశాలలో శ్రీకన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారు బుధవా రం శ్రీమహాగౌరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం అర్చకులు అమ్మవారికి అభిషేకా లు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అమ్మవారిశాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



శ్రీమహా గౌరి అలం కారంలో వాసవి మాత

# అంతర్జాతీయ జంప్ రోప్ పోటీలకు పాత బాలాజీ విద్యార్థి

నల్లమాడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త,
మండలంలో పాత బాలాజీ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న సందీప్ అంతర్జాతీయ జంప్ రోప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరసా ్పండెంట్ పోలే వెంకటరెడ్డి, స్వర్ణలతలు తెలిపారు. ఈ నెల 14నుంచి 17వరకు తెనాలీలో జరిగిన 20వ సబ్ జూనియర్ జంప్‌రోప్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో డిసెంబర్‌లో బ్యాంకాక్‌లో అంతర్జాతీయ జంప్ రోప్ పోటీలకు సందీప్ ఎంపికైనట్లు వెంకటరెడ్డి తెలిపారు. విద్యార్థికు శిక్షణ ఇచ్చిన పీఈటి హానీఫ్, పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.



అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సందీప్

# పంటతోటల రైతు సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

పుట్లూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త
పంట తోటల రైతు సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏపి రైతు సంఘం పుట్లూరు మండల కమిటీ పేర్కొ ంది. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి వెంకట్‌చౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.సూరి, పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, సుబ్బరాయుడు, ఓబులేసు, రమేష్, లక్ష్మయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలో పండ్లతోటల సాగు పెరుగడంతో పాటు రైతుల కష్టాలు పెరుగుతున్నాయ న్నారు. ప్రభుత్వం నుండి అవసరమైన పెట్టుబడి సహాయం పంట నష్టపరి హారం అందడం ద్వారా పండ్ల తోటల రైతుల కష్టాలు కొన్నైనా తీరుతా యన్నారు. ఆధునిక శాస్త్రీయ పద్దతులను రైతులకు అందుబాటులో వుంచాల న్నారు. ఉద్యానశాఖ సిబ్బంది మార్కెటింగ్ శాఖల సహకారం ఎంతో పెరగా లని, పండ్లతోటల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకరావడానికి సమస్యల పరిష్కారానికి రైతులను ఐక్యం చేయ డానికి భవిష్యత్తు కార్యక్రమాలు నిర్వహించడానికి తాడిపత్రి పట్టణంలో గురువారం ఈ రాష్ట్ర సదస్సును నిర్వహించడం జరుగుతోందన్నారు. కావునా రైతులు పెద్దఎత్తున పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు.

# యాడికి అమ్మవారిశాలలో ప్రత్యేక నృత్యప్రదర్శన



నృత్యం చేస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 18 ప్రభాతవార్త
శరన్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా యాడికి శ్రీకన్యకాపర మేశ్వరిదేవి ఆలయంలో బుధవా రం తాడిపత్రి పట్టణానికి చెం దిన నందన భరతనాట్య అకాడ మీ వారిచే నృత్యప్రదర్శన గావి ంచారు. భరతనాట్యం, కూచి పూడి, తదితర సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా 30 మంది విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శన భక్తులకు విశేషంగా అకట్టుకుంది. అనం తరం నాట్య కళాకారులకు సంఘం సభ్యులచే బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వాసవిసేవాసంఘం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గజ లక్ష్మి అలంకరణలో కొత్తబావి గంగమ్మ

నల్లమాడ అక్టోబర్ 18 ప్రభాతవార్త,
దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానికంగా వెలసిన కొత్తబావి గంగమ్మ ఆలయంలో గజ లక్ష్మి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పోరకల నాగరాజు, అర్చకులు కుంకుమార్చన, అభిషేకాలు, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని భక్తులు దరి ్శంచుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



ప్రత్యేక అలంకరణలో కొత్తబావి గంగమ్మ

# శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో శ్రీచౌడేశ్వరిదేవి

అమడగూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త
అమడగూరు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు బుధవారం శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అర్చకులు మంజునాథ అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అమ్మవారిని గంధంతో పాటు పట్టుచీరతో అలంకరించి కొబ్బరి అన్నం నైవేద్యంగా సమర్పించారు. ఈ కార ్యక్రమంలో ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తంరెడ్డి, ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక నుండి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



శ్రీఅన్నపూర్ణదేవిగా శ్రీచౌడేశ్వరిదేవి

# శ్రీఅన్నపూర్ణదేవిగా గాయత్రి అమ్మవారు

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త
దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని సంజీవనగర్ రోడ్డులో వెలసిన శ్రీగాయత్రి దేవి అమ్మవారు శ్రీఅన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర ్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం అర్చకులు హర్షవర్ధన్‌శర్మ ఆధ్వర ్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనము, ఋత్విగ్వరణం, పంచగవ్యప్రాసనం, అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, హోమాలు, మహామంగళహారతి తది తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు

# మోహినిదేవి అలంకారంలో కన్యకాపరమేశ్వరి

యాడికి, అక్టోబర్ 18 ప్రభాతవార్త
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని అమ్మవారిశాలలో బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా యాడికి శ్రీకన్యకాపర మేశ్వరిదేవి ఆలయంలో మోహి నిదేవిగా భక్తులకు దర్శనమి చ్చారు. ఇందులో భాగంగా ఉదయం మహాగణపతిపూజ, దేవి అభిషేక ం, రుద్రాభిషేకము, దీక్షా హోమం, నవగ్రహ జపములు, కుంకుమార్చనలు, వేదపఠనం, అమ్మవారి పల్లకి సేవ, స్వస్తి పఠణం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా యాడికి పెద్దమ్మతల్లికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మోహినిదేవి అలంకరణలో వాసవి మాత

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## - యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



పథకాలను వివరిస్తున్న సాయి ప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త
గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల సమస్య లు తెలుసుకుంటూ వాటి పరిష్కా రానికి కృషి చేస్తున్నట్లు యువనా యకులు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మం డలంలోని అయ్యావారిపల్లి గ్రామ ంలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసు కున్నారు. ప్రతి నెలా ఫించన్లు అందుతు న్నాయా అని వృద్ధులను అడిగి తెలుసుకు న్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీగాయత్రిదేవిగా దర్శనమిచ్చిన శ్రీరాజరాజేశ్వరిదేవి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భా గంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆల యంలోని శ్రీరాజరాజేశ ్వ రిదేవి అమ్మవారు బుధవారం శ్రీగాయత్రిదేవిగా భక్తులకు దర్శనమి చ్చారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్న అమ్మవా రిని దర్శించున్నారు. అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్ శర్మలు ఆమ్మవారిని శ్రీగాయత్రిదేవిగా అలంకరించి అమ్మవారికి కుంకుమార్చ నలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.



శ్రీగాయత్రి దేవి అలంకరణలో శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు

# శ్రీమహాలక్ష్మి అలంకారంలో చౌడేశ్వరిదేవి



మహాలక్ష్మి అలంకరణలో శ్రీచౌడేశ్వరిదేవి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త
పట్టణంలోని యల్లనూరురోడ్డు వాటర్ ట్యాంక్ వద్ద వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారు దసరా శరన్న వరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధ వారం శ్రీమహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దరి ్శం చుకుని తమ మొక్కులు చెల్లించు కున్నారు.

# నేడు శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని పెన్నానది తీరానవెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి హుండీని గురువారం ఉదయం లెక్కించనున్నట్లు ఇఒ సుబ్రమణ్యం పేర్కొన్నారు. కావునా ఆసక్తిగల భక్తులు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొని స్వామివారిసేవకు పాత్రులు కావాలని ఆయన తెలియచేశారు.

# అధికార దాహంతో చంద్రబాబుపై తప్పుడు కేసులు

**- బాబు ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వైసీపీ ప్రభుత్వం**

**- తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**

పెనుకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మహిళలకు చంద్రబాబు అక్రమ అరెస్టును వివరిస్తున్న సవిత

అధికార దాహంతో చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. బుధవారం పెనుకొండ మండలం గుట్టూరులో టిడిపి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ప్రజలకువివరిస్తూకరపత్రాలుపంపిణీచేశారు. బాబుమద్దతుగా 9261292612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని సవిత వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వసతులను దోచుకుని దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందని ఆమె ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు, నారాలోకేష్ సభలకు వస్తున్న జనాన్ని చూసి జీర్ణించుకోలేక పోతున్నారని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారం కోల్పోవడం ఖాయమని గ్రహించిన చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందడం ఖాయం, మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలు కాకండి

**- సెబ్ సిఐ సుబ్బారెడ్డి**

పెనుకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మాట్లాడుతున్న సిఐ సుబ్బారెడ్డి

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస లు కాకుండి అని సెబ్ సిఐ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధ వారం స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో (సెబ్) ఆధ్వర్యంలో పట్టణం లోని శ్రీ సత్యసాయి జూనియర్, డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల మీద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలను వాడటం వలన విద్యార్థుల జీవితాలను నాశనం అఉవతాయని తెలిపారు. మానవ సంబంధాలు పూర్తిగా దెబ్బతిని, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. సమాజాన్ని, మనప్రాంత పరిసరాలతో పాటు, మత్తు పదార్థాలులేని మనదేశాన్ని చూడటానికి, రక్షించడానికై విద్యార్థులు, యువత సన్నద్ధం కావాలని ఆయనకోరారు. విద్యార్థులు, మత్తు పదార్థాలకు బానిస లుగా మారకుండా ఉత్తేజితులై సమాజ సేవకు పాటు పడాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాన్నిచేరుకోవాలని ఆయనఆకాంక్షించారు. గంజాయి, నల్లమందు, బ్రౌన్ షుగర్, ఓపియం మొదలగు మాదకద్రవ్యాలు తయారు చేయడం, అమ్మడం, రవాణాచేయడం చట్టరీత్యానేరమన్నారు. డ్రగ్స్‌రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రజలదరూ సహాయ సహకారాలు అందించాలని మాదకద్రవ్యాలు గురించి మీకు త ఎలిసిన సమాచారంను సెబ్ టోల్ ఫ్రీ నెంబర్ 14500కి తెలపాలని ఆయన చెప్పారు. కళాశాల విద్యార్థుల చేత డ్రగ్స్ తీసుకోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ ఆదిశేషారెడ్డి, ఎస్ఐలు, రెహానా బేగం, జబివుల్లా, డిటిఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామిత్వ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

అగళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వంప్రజల సౌకర్యార్థం స్వామిత్వ కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందని, ఎంపిడిఓ రవిప్రసాద్, కార్యదర్శి రంగనాథ్ తెలిపారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సరే వ్యయర్లచే సర్వే చేయించడంతోపాటు టెక్నాలజీతో డ్రోన్ కెమెరాలు, శాటిలైట్ పిక్చర్ల ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటినీ, ప్రతి జాగాను సర్వే చేస్తుందని వారికి హక్కులు ఉంటే వసతులు కల్పించడం, వారిది సొంతప్లాటు అయి హక్కులులేకుంటే ప్రాపర్టీకార్డులను అందజేస్తా మని నరేష్ తెలిపారు. కావున ఈ విషయమై గురువారం అగళి శంకరేశ్వర స్వామి దేవాలయంవద్ద గ్రామ సభ నిర్వహించనున్నట్లు కార్యదర్శి తెలిపారు. ఈ సర్వే పూర్తి అయిన తర్వాత వారికి గ్యారెంటీ కార్డును అందజేస్తామని, ఇందులో పేరు, వారి ప్లాటుకు సంబంధించి పొడవు, వెడల్పు, చెక్ బందీ, బౌండరీ స్కెచ్‌లు ఉ ంటాయని దీని మేరకు వారి సొంత జాగాకు సొంత ఇంటికి హక్కులు కల్పిస్తామని, ఈ కార్యక్రమం గత ఏడాదిప్రారంభించాలని అధికారులు తెలిపారు కానీ ఇప్పుడు గ్రామ సభ నిర్వహించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఉచిత వైద్య శిభిరం

అగళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



చికిత్స అందజేస్తున్న డాక్టర్ శివానంద

మండల పరిధి లోని మధూడి గ్రామంలో జగన్న సురక్ష ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. 322 మంది రోగులకు చికిత్స లు అంద జేసి మందుల ను పంపిణీ చేసినట్లు డాక్టర్‌శివానంద తెలిపారు. ఆ పంచాయితీ పరిధిలో ప్రతి ఇంటికీ వెళ్లి పరీక్షలు నిర్వహించిన అనంతరం సమస్యలు ఉన్న వారికి బిపి, షుగర్‌తోపాటు ఈసిజి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జమానుల్లాఖాన్, ఎంపిడిఓ రవిప్రసాద్, డాక్టర్ శివానంద, గాయత్రి, సర్పంచు శివన్న, వైకాపా మండల కన్వీనర్ శ్రీనివా సులు, ఎంపిటిసి విమలమ్మ, పంచాయితీ కార్యదర్శి అశోక్, ఆర్ఐ గుర్రన్న, సుందరయ్య, భూషణ్‌నాయక్, సుబ్బయ్య, సూపర్‌వైజర్లు జయమ్మ, నర్సారెడ్డి, పిహెచ్ఎన్ లక్ష్మిదేవి, ఎఎన్ఎం మమత, ఎంఎల్‌హెచ్‌పి స్రవంతి, ఆశా వర్కర్లు సరోజమ్మ, రత్నమ్మ పాల్గొన్నారు.

# పంటకోత ప్రయోగాలతో రైతు గుబేలు

బత్తలపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు

మడలంలో అధికారులు నిర్వహిస్తున్న పంటకోత ప్రయోగాలలో దిగుబడిని చూసిన రైతు గుబేలుమంటున్నాడు. బుధవారం మండలంలోని పోట్లమర్రి గ్రామంలో రైతు కేశవరెడ్డి 599.2 సర్వేనెంబరులో సాగుచేసిన వేరశనగ పంటలో ఏఓ ఓబిరెడ్డి పర్యవేక్షణలో ఏఎస్ఓ కేఎల్ఎన్ శర్మ పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ ప్రయోగంను 5ఇంటు5 నిష్పత్తిలో నిర్వహించగా 0.650గ్రాములు దిగుబడి మాత్రమే వచ్చింది. ఈ దిగుబడిని చూసిన రైతు ఒక్కసారిగా కుదేలయ్యాడు. పంట సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా దక్కకపోతే తాము ఏమవ్వాలంటూ నిరాశను వ్యక్తం చేశారు. ఈ పంటకోత ప్రయోగాలలో వివిఎస్‌ఏ ముత్యాలప్ప, రైతులు పాల్గొన్నారు.

# టిడిపి నుండి వైసిపిలో చేరారనడం బూటకం

ధర్మవరం టౌన్; అక్టోబర్ 18 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

తెలుగు దేశం పార్టీ నుండి వైసిపిలో చేరారని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చెప్పుకోవడం ఒక బూటకమని టిడిపి నాయకులు అన్నారు. ఇటీవల వైసిపిలో చేరిన వ్యక్తి తమ పార్టీకి చెందిన వారు కాదని వారు తెలిపారు. బుధవారం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో టిడిపి నాయకులు ఫణికుమార్, కమతం కాటమయ్య, సనత్‌లు మాట్లాడారు. గతం నుండి వైసిపి పార్టీకి చెందిన ఆవ్యక్తి ఆ వార్డు లోని మరో వైసిపి నాయకునికి సరిపడక పోవడం అందరికీ తెలుసన్నారు. దీంతో అతన్ని పలువిధాలా ఇబ్బందులకు గురిచేయడంతో వైసిపికి దూరంగా ఉన్న విషయం కూడా తెలిసిన విషయమేనన్నారు. ఈ నేపద్యంలో వైసిపి నాయకుల ఇక్కట్లను భరించలేక ఆయన వైసిపిలో చేరారని వారు తెలిపారు. ప్రజలను మభ్యపెట్టేందుకే ఇలాంటి చౌకబారుతనానికి పాల్పడుతున్నారని వారు దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో ఎంఎల్ఏకు తన భవిష్యత్తు తెలిసిపోయినట్లు ఉందని, పరిటాలచేతిలో ఓడిపోతామన్న భయం ఆయనను పీడిస్తున్నట్లు ఉందన్నారు. నియోజకవర్గంలో ఎవ్వరూకూడా వైసిపిలో చేరరని వారు తెలిపారు. చంద్రబాబును జైలుకు పంపడాన్ని రాష్ట్ర ప్రజలను అసహ్యించుకుంటున్నారని వారు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకున్నా ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేసి గెలవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉందని వారు ఆరోపించారు. గత ఎన్నికల సందర్భంగా జగన్ ఇచ్చిన హామీలు కూడా నెరవేరకపోవడంతో పాటు పెరిగిన ధరలతో ప్రజలు వైసిపిని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నట్లు ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న అనేక సంఘటనల ద్వారా తేటతెల్లం అవుతోందని వారు తెలిపారు. సమావేశంలో చింతపులుసు పెద్దన్న, కేశగాళ్ళ శ్రీనివాసులు, నాగూర్ హుసేన్, పురుషోత్తం గౌడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

రొద్దం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి చంద్రశేఖర్

మండలంలోని కంబాలపల్లి సచివాలయ పరిధిలోని గ్రామాలకు సంబంధించి కంబాలపల్లి యంపిపి స్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష చివరి రోజు కార్యక్రమంలో పాల్గొన్న మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఉచిత వైద్య సేవలు అందుకొంటున్న ప్రజలతో మాట్లాడుతూ.. జగనన్న పాలనలో వైద్యానికి ప్రముఖ స్థానం కల్పించి గ్రామ గ్రామానికి ప్రతి ఇంటికీ వైద్యులను పంపించి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాడు. ఉచిత వైద్య శిబిరంలో అన్ని జబ్బులకు ఉచిత వైద్యంతోపాటు ఉ చితంగా మందులు ఇవ్వడం జరుగుతుంది. ఈ సదావకాశాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యంపిపి చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశ్వారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్రస్టేట్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ జెట్టి మారుతిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ఆర్ఏ రవిశేఖర్‌రెడ్, యంపిటిసి రమేష్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, డీలర్ నరసింహారెడ్డి, డాక్టర్లు సోమశేఖర్‌రెడ్డి, జగదీష్‌బాబు, యంఆర్ఓ ఆనంతాచారి, యంపిడిఓ రాబర్ట్ విల్సన్, మండల స్పెషల్ ఆఫీసర్ నరసయ్య, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలన్నది జగనన్న ఆరోగ్య సురక్ష.. ఎంపిపి మజ్జిగ అంజలి

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైద్య చికిత్సలు అందజేస్తున్న దృశ్యం

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని, ప్రవేశ పెట్టారని ఎంపిపి మజ్జిగ అంజలి అన్నారు. బుధవారం మండల పరిధి లోని గంగినేపల్లి పంచాయితీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి వైద్యశిభిరాన్ని సందర్శించి వైద్యసేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లు అలాగే అంగన్‌వాడీ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార స్టాల్స్‌ను సందర్శించారు. అలాగే కంటి వైద్య శిభిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగాఎంపిపి మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌గేట్ డాక్టర్ ఉదయ్, ఇఓఆర్‌డి, అశోక్‌నాయక్, సర్పంచు, వివిధ శాఖల అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు, వైసీపీ నాయకులు, ఎర్రోనిపల్లి, నారాయణస్వామి పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష కిట్‌లను అందించిన దృశ్యం

# రైలు ఢీకొని చిరుత మృతి

బత్తలపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మృతిచెందిన చిరుత

మండలంలోని డి.చెర్లోపల్లి సమీపాన వున్న రామానుజంపల్లి రైల్వేస్టేషన్ వద్ద బుధవారం తెల్లవారుజామున రైలు ఢీకొని చిరుత మృతిచెందింది. గ్రామస్థులు, ఫారెస్టు అధికారులు తెలిపిన వివరాల మేరకు గ్రామ సమీపంలో గల అక్కమ్మ గారి కొండల నుండి చిరుత గ్రామసమీపంలోకి తెల్లవారుజామున వచ్చిన చిరుత రైల్వే లైను దాటుతుండగా అదే సమయంలో వచ్చిన రైలు ఢీకొనడంతో మృతిచెందివుంటుందన్నారు. ఉదయాన్నే గ్రామస్థులకు విషయం తెలియడంతో పెద్ద సంఖ్యలో చిరుతను చూడడానికి తరలివచ్చారు. విషయం ఫారెస్టు అధికారులకు తెలియగా వారు పులి మృతిచెందిన ప్రదేశానికి వచ్చి ప్రమాద వివరాలు సేకరించారు. డిఎఫ్ఓ రవీంద్రనాథ్‌రెడ్డి, సబ్‌డిఎఫ్ఓ ఆనంద్, రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్ ఇతర ఫారెస్టు సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకున్నారు. ఇన్‌చార్జ్ వెటర్నరీ ఏడి వీరభద్రయ్య, పశువైద్యాధికారి గురునాథరెడ్డిలు మృతిచెందిన చిరుతపులికి పోస్టుమార్టం నిర్వహించారు. చిరుతను అక్కడే ఖననం చేసినట్లు రేంజర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. మృతిచందిన చిరుత వయస్సు రెండుసంవత్సరాలలోపు వుంటుందన్నారు. గత నెల రోజుల నుండి మూడు చిరుత పులులు కన్పిస్తున్నట్లు గ్యాంగ్‌మెన్‌లు చెప్పినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. బుధవారం తెల్లవారుజామున కూడా మూడు చిరుత పులులు రైల్లే లైను దాటుతుండగా ఒక చిరుత రైలు ఢీకొని మృతిచెందగా మరో రెండు చిరుతలు తప్పించుకు వెళ్లాయని రైల్వే పైలట్ సమాచారం ఇచ్చాడని గ్రామస్థులు తెలిపారు. చిరుత మృతిచెందిన సమాచారం తెలిసిన సమీప గ్రామాల ప్రజలు పులుల సంచారంతో భయాందోళనలు చెందుతున్నారు. అయితే మరో రెండు పులులు తప్పించుకున్నాయన్న విషయం ఫారెస్టు అధికారులు తేల్చాల్సి వుంది.

# లక్ష్మినరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ.1.25 కోట్లు మంజూరు

**-ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి**

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసి ంహస్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 1.25 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులకు వివరాలు వెల్లడించారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ తాను గతంలో పెన్నహోబిళం లక్ష్మినరసింహ స్వామి ఆలయం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని, భక్తుల సౌకర్యార్థం వసతిగృహాల సముదాయం నిర్మించాలని ఇందుకు 2 కోట్ల రూపాయల అవసరం అవుతుందని అంచనాలు వేయించి దేవాదాయశాఖకు పంపడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే దేవాదాయశాఖ పుణ్యక్షేత్రం అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్ నుండి 1.25 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మంజూరు చేసిన నిధులలో 20శాతం (25 లక్షల రూపాయలు) దేవాలయ ఆదాయం నుండి భరించాల్సి ఉంటుందని మిగిలిన కోటి రూపాయలు ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. పెన్నహోబిళ పుణ్యక్షేత్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి కార్యాచరణ రూపొందించి ప్రభుత్వానికి నివేదికలు పంపామని అవి కూడా త్వరలోనే మంజూరు అవుతాయన్నారు. రాష్ట్రంలోనే పెన్నహోబిళ క్షేత్రాన్ని మంచి పర్యాటన కేంద్రంగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకొంటున్నామని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వివరించారు. కాగా పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడం, నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో దేవాలయాలను నిర్మించుకోవడానికి శ్రీవాణి ట్రస్టు ద్వారా ఒక్కొక్క దేవాలయానికి 10 లక్షల రూపాయలు నిధులను 12 దేవాలయాలకు ఇదివరకే మంజూరు చేయించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికు ఉరవకొండ ప్రాంతానికి చెందిన ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# ఘనంగా నవరాత్రి వేడుకలు

అగళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాల్గవ రోజు మధూడి వీరభద్ర స్వామిని వవిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం రోజు అగ్నిగుండం మహోత్సవాన్ని శుక్రవారం రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ మండలి వారు తెలిపారు. అదే విధంగా అగళి శంకరేశ్వర స్వామిని రంగురంగుపూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. రత్నగిరి, కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారిని లక్ష్మి రూపంలో అలంకరించి పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి వేడుకలను మండలంలో రోజుకొక రూపంలో అలంకరించి దేవతామూర్తులను పూజిస్తున్నారు. అదే విధంగా అగళి కన్యకా పరమేశ్వరి దేవి రూపంలో అలంకరించి పూజలు నిర్వహించారు.

# తాళ్లకెరలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచు రంగస్వామి

గుడిబండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండల పరిధిలోని తాళ్లకెరగ్రామంలోజగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచు రంగస్వామి మాట్లా డుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలం దరికీ ఆరోగ్య సురక్ష నిర్వహించి తగిన మందులు అందిస్తున్నారని, ఆరోగ్య వైద్య శిబిరాల్లో కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరిని ఆరోగ్య వంతులుగా చేయడమే ధ్యేయంగా పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామారావు, ఎంపిపి రాధమ్మ, తహశీల్దారు నాగభూషణం, ఈఓఆర్డి నాగరాజునాయక్, వైకాపా మండల అధ్యక్షులు డిఎల్ యంజారేగౌడ్, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి రమేష్, సురేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్, డాక్టర్లు శాంతి, ప్రేమ్‌కుమార్, భారతి, కృష్ణన్, సాగర్, శ్రీనివాస్‌నాయక్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కమలమ్మ, పంచాయితీ కార్యదర్శి ధనలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ చంద్రప్ప, వైస్ సర్పంచు రామప్ప, వైకాపా నాయకులు గిరిధర్, రఘు, శశికుమార్, జానకమ్మ, కరియప్ప, సిహెచ్‌ఓ పుట్టరంగమ్మ, ఏఎన్ఎం రత్నమ్మ, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలెంటీర్ల వైకాపా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికే వైద్య శిబిరాలు

గుత్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎంపిపి విశాలక్షి, ఎంపిడిఓ శివాజిరెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మేరకు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందకు పైగా ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బేతాపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి సందీప్‌యాదవ్, దేవేంద్ర నాయక్‌తో పాటు పలువురు వైద్యులు, సర్పంచు గురుమస్తాన్, వైస్‌ఎంపిపి తిరుపాలమ్మ, తదితరులు పాల్గొన్నారు. కాగా శిబిరంలో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని చిరుధాన్యాల వినియోగం, ఆకుకూరల వాడకం పట్ల వివరించారు.

# శ్రీమహాలక్ష్మి అలంకరణలో రేణుకాయల్లమ్మతల్లి

గుత్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మహాలక్ష్మి అలంకరణలో రేణుకాయల్లమ్మ అమ్మవారు

గుత్తి, గుత్తిఆర్ఎస్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కోట ప్రాంతంలో వెలసిన శ్రీరేణుకా యల్లమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారు శ్రీమహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బాబా ఉత్సవ విగ్రహాన్ని విభూదితో అలంకరించారు. శ్రీవాసవికన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారిని శ్రీఅన్నపూర్ణదేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# కాలువలు తవ్వకుండా పాలకులు చేసిన నిర్లక్ష్యంతోనే రైతులకు కష్టాలు

**- సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్**



రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొంటున్న సీపీఎం ప్రతినిధులు

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

జైళ్లు, బెయిళ్లు తప్ప నీళ్లు, రైతుల కష్టాలు, ఆత్మహత్యల గురించి ఎవ్వరికీ పట్టడం లేదని జైల్లో ఉన్నాయనకు బెయిల్ ఎప్పుడొస్తుందని, బెయిల్ రాకుండా ఎలా చేయాలన్నదే నేడు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. బుధవారం ఆయన పార్టీకు చెందిన నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులతో కలిసి ఉరవకొండ, విడపనకల్లు మండలాల పరిధిలో వర్షాధారం కింద, హెచ్ఎల్‌సీ, జీబీసీల కింద సాగు చేసిన వేరుశెనగ, మిరప, కంది, మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించారు. పట్టణ శివార్లు ఉండబండ రస్తాలో బూదగవి గ్రామానికి చెందిన రైతులు వన్నూరుస్వామి, తిప్పయ్యస్వామి అనే రైతులు సాగుచేయగా వర్షాలులేక ఎండిపోవడంతో తొలగించిన వేరుశెనగ పంటను పరిశీలించి రైతుల కష్టాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వి.రాంభూపాల్ మాట్లాడుతూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు లేకపోవడంతో పంటలు పండకు పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితులు జిల్లా వ్యాప్తంగా నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి రైతులను ఆదుకోవడం గూర్చి ఆలోచించాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 20వ తేదీ నుండి సీపీఎం జిల్లా వ్యాప్తంగా పర్యటనలు చేసి నవంబర్‌లో అవసరమైతే విజయవాడలో అయినా సరే రైతుల తరపున పెద్దఎత్తున ఆందోళనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎస్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలరంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యం.క్రిష్ణమూర్తి, రైతు సంఘం సీనియర్ నాయకులు బి.జ్ఞానమూర్తి, వజ్రకరూరు మండల కార్యదర్శి వి.విరుపాక్షి, నాయకులు జి.శీనప్ప, కె.సిద్ధప్ప, మురళి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 30వ తేదీలోగా గ్రామాల్లో పనులు గుర్తించండి

**- ఎన్ఆర్ఈజీఎస్ సమీక్షలో ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్**





సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

హాజరైన ఎన్ఆర్ఈజీఎస్ క్షేత్ర సిబ్బంది

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ఈనెల 30వ తేదీలోగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో చేపట్టబోయే పనులను గుర్తించి సమగ్ర నివేదిక తయారు చేయాలని ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ సూచించారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ కమీషనర్ తాజాగా విడుదల చేసిన సర్క్యూలర్ మేరకు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామసభలు పెట్టి గ్రామంలోని ప్రజలు, రైతులు, కూలీలతో చర్చించి గ్రామానికి అవసరమైన పనులను గుర్తించి ఆమోదం పొందాలన్నారు. పని కావాలని అడిగిన ప్రతి కూలీకు 15 రోజుల్లోపు పనులు కల్పించాలని సూచించారు. ఎంబుక్ నమోదు, చెక్ మెజర్‌మెంట్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని దొంగ మస్టర్లు వేసినా, బోగస్ కూలీలను సృష్టించినా, విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమావేశాలు పెట్టినపుడు గైర్హాజరైనా ఉద్యోగం నుండి తొలగించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ విమల, ఈసీ వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తాపడి యువ రైతు దుర్మరణం

**- చాబాల రోడ్డు హంద్రీనీవా కాలువ సమీపంలో ఘటన**





మృతి చెందిన మోదుపల్లి విష్ణు

బోల్తాపడిన గరుసుమట్టి ట్రాక్టర్

ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పట్టణానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువ సమీపంలో బుధవారం సాయంత్రం ట్రాక్టర్ బోల్తాపడి జరిగిన ప్రమాదంలో మోదుపల్లి విష్ణు (40) అనే రైతు దుర్మరణం పాలయ్యాడు. పట్టణానికి సమీపంలోని ఎర్ర కటువ నుండి గరుసు మట్టిని తన ట్రాక్టర్‌లో ఉరవకొండకు తీసుకొస్తూ మార్గమధ్యంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద విషయమై 108కు సమాచారం అందగా వారు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి విష్ణు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి స్వగ్రామం రాకెట్ల కాగా దాదాపు 6 సంవత్సరాల క్రితం గార్లదిన్నె మండలం సంజీవపురంకు చెందిన సువర్ణతో వివాహం అయిందని వారికి సంతానం లేదని సమాచారం. గత కొంత కాలంగా విష్ణు ఉరవకొండలోనే నివశిస్తూ స్వగ్రామంలో వ్యవసాయంతోపాటు ఉరవకొండ ప్రాంతంలో పాల వ్యాపారం చేస్తున్నాడని తెలిసింది. విషయం తెలియగానే ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టుకు చెందిన వైకుంఠ రథంలో పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ధనలక్ష్మిగా దర్శనమిచ్చిన ఈశ్వరమ్మ అమ్మవారు

**- కన్నుల పండువగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు**





ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధ చవితి బుధవారం 4వ రోజు అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఉరవకొండ పట్టణంలోని ఈశ్వరమ్మ ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మిగా దర్శనమిచ్చారు. మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి ఆలయంలో అమ్మవారు సంతానలక్ష్మిగా దర్శనమివ్వగా దుర్గాభవాని ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మిగా దర్శనమివ్వగా మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో వెలసిన భగళాముఖి అమ్మవారు లలితాదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవార్ల మూలవిరాట్‌లను ప్రత్యేకంగా, శోభాయమానంగా తీర్చిదిద్దారు. అమ్మవార్ల దివ్యమంగళ రూపాన్ని భక్తులు దర్శించుకొని మంత్రముగ్దులయ్యారు. ఆలయ కమిటీలు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

02ATP18_02ATP18.qxd 18-10-2023 PM 10:59 Page 1



## శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు



శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ప్రస్తుతం ఇజ్రాయెల్, గాజా, పాలస్తీనా, దేశాల్లో జరుగుతున్న ఉద్దాలు, మరణహోమము ఆగిపోవాలని ప్రపంచ శాంతి కోసం, ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. కళ్యాణదుర్గం మండలం కరభరహళ్లిలో శాంతి ర్యాలీ, సువార్త ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి ముఖ్య ప్రసంగీకుడుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెలీనా చౌదరి, ప్రెస్కిల్లా, పాస్టర్స్ ఓబధ్య, హరీష్, రోజ్లీ రాజేష్, ప్రెసిడెంట్ చల్లా రాజశేఖర్‌చౌదరి, తిమోతి, రామాంజి, జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనువైన ప్రదేశంలో ఇంటి స్థలాలు ఇవ్వాలి

**చిలమత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగాధర్

పేదలకు నివాసయోగ్యమైన ప్రదేశంలో ఇంటి స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగాధర్ పేర్కొన్నారు. మండలంలోని కోడూరు రెవెన్యూ పొలం 805 సర్వేనెంబర్‌లో పేదల గుడిసెలను బుధవారం సందర్శించి పేదలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో అనువైన ప్రదేశంలో ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం గుడిసెలు వేసుకున్న స్థలం అన్ని విధాల అనుకూలమైన స్థలమన్నారు. ప్రభుత్వం లేఅవుట్ వేసి జగనన్న లేఅవుట్ కోసం కేటాయించిన స్థలం అని గుర్తు చేశారు. రియాల్టర్లకు మేలు చేసేందుకు వేరే ప్రదేశంలో స్థలం ఇస్తామనడం దుర్మార్గమన్నారు. ఇది ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించామని తహాశీల్దార్ చెప్పడం వెనుక రాజకీయ ప్రయోజనం వుందని ప్రజా ప్రయోజనం లేదన్నారు. నిజంగా ప్రభుత్వ కార్యాలయాలకు రిజర్వ్ చేసి వుంటే అందుకు సంబంధించిన పత్రాలు చూపాలని డిమాండ్ చేశారు. అనువైన ప్రదేశంలో ఇంటి స్థలాలు చూపకుండా నామమాత్రంగా మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. లేఅవుట్ వేసి అభివృద్ధి చేసి పట్టాలు ఇస్తే ప్రభుత్వానికి పేరు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, నారాయణ, సిపిఎం మండల నాయకులు లక్ష్మీనారాయణ, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు రహమతుల్లా, సదా శివారెడ్డి, రాయల్ చందు, శివ, యుఎల్ నరసింహ, వేణు, చరణ్, షామీర్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా నంది విగ్రహానికి వినతి

### -ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



నంది విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

**లేపాక్షి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో టిడిపి శ్రేణులు బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. లేపాక్షి టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో మేము సైతం బాబు కోసం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లేపాక్షిలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం లేపాక్షి బస్టాండ్ నుండి నంది విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నంది విగ్రహానికి వెంటనే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, నాగరాజు, కన్వీనర్ జయప్పలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందన్న భయంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబుపై లేనిపోని అబండాలు వేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అధిక స్థానాలను కైవశం చేసుకుని అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్‌కుమార్, మారుతిప్రసాద్, నాగలింగారెడ్డి, రామాంజనమ్మ, మాలక్క, చాకలి రవి, చంద్రశేఖర్‌గౌడ్, కొల్లకుంట అంజనప్ప, పరిమళ, ఆవులరెడ్డి, నియోజకవర్గం వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ల స్వాధీనం

**రాయదుర్గం అక్టోబరు 18 ప్రభాతవార్త**



పోలీసుల అదుపులో ఇసుక టిప్పర్లు

రాయదుర్గం మండలం జుంజరంపల్లి ఇసుక రీచ్ నుండి కర్ణాటకాకుల అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక టిప్పర్లను రాయదుర్గం ట్రాఫిక్ ఎస్.ఐ.ప్రసాద్ స్వాదీనం చేసుకున్నారు. బుధవారం ఇసుక రీచ్ నుండి అక్రమంగా అనుమతులు లేకుండ అక్రమంగా తరలిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు రాయదుర్గం ఆర్టీవో కార్యాయాలయానికి సమాచారం అందించారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరవుతున్న కార్యాక్రమానికి ఎస్కార్ట్‌గా వచ్చిన ఎస్.ఐ.కు టిప్పర్లు స్వాదీనం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎస్.ఐ. 74 ఉడేగోళం పరిసరాలకు వెళ్ళి ఇసుక రీచ్ నుండి అక్రమ ఇసుకతో వస్తున్న టిప్పర్లను స్దాదీనం చేసుకుని సీజ్ చేసి రాయదుర్గం పోలీస్టేషన్‌కు తరలించి కేసునమోదు చేయనున్నట్లు ఎస్.ఐ. హెచ్చరించారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

**హిందూపురం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

యువత మత్తుపదార్థాలు వాడితే జీవితం అంధకారం అవుతుందని వాటికి దూరంగా వుండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు కమీషనర్ నాగలక్ష్మి అన్నారు. డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం హిందూపురం పట్టణంలోని సప్తగిరి, బాలయేసు కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు, పానీయాలకు బానిస కాకూడదన్నారు. దీనివల్ల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని పిల్లలను చదుకోవడానికి పంపిస్తే కొంత మంది చెడుదారి పడుతున్నారన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ చేయడమే లక్ష్యమన్నారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, బాల్య వివాహాలు, భ్రూణహత్యలకు మత్తు కూడా ఒక కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ జిల్లా అధికారి రవికుమార్, సిఐ స్వర్ణలత, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## అందరికి ఆరోగ్యం జగనన్న బాధ్యత



సమావేశంలో మాట్లాడుతన్న వైకాపా మండల కన్వీనర్

**డి.హిరేహాళ్ అక్టోబరు 18 ప్రభాతవార్త**



శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం సి.ఎం. జగన్ మోహన్ రెడ్డి బాధ్యతగా చేపట్టి వైద్యం గ్రామీణ ప్రజల చెంతకు చేరాలన్న ధ్యేయంతో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించడం జరుగుతోందని వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి పిలుపునిచ్చారు. బుధవారం డి.హిరేహాళ్ మండలం ఎం.హనుమాపురం గ్రామ సచివాలయం ఆవరణలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సంక్షేమం, ఆరోగ్య సకాలంలో ప్రజలకు అందితే వైద్య ఖర్చులు తగ్గి ఆర్థిక పరిపుష్టి చెందుతారన్న ఆలోచన, ముందు చూపుతో గ్రామీణ ప్రాంతాల్లో సురక్ష క్యాంపులు నిర్వహించి ఎందరో రోగులకు పరీక్షలు నిర్వహించి జగనన్న ప్రభుత్వం ఉచిత మందులు, మాత్రలు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మరెడి మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం కోసం అప్పులపాలై ఆర్థికంగా క్షీణించరాదన్న దృఢ సంకల్పంతో మన ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు గ్రామాల్లో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారని ఆయన వివరించారు. వైద్యులు జశ్వంత్, లావాణ్య, శ్రావణ్‌కుమార్ రోగులకు పరీక్షలు నిర్వహించి తగిన మందులు, మాత్రులు పంపిణీ చేయడమైంది. సమావేశంలో డిప్యూటి తహాశిల్దార్ బసవకుమార్, పాలనాధికారి బలరాంరావు, ఎంపీహెచ్ఈఓలు ఖాదీర్, సర్పంచిలు మల్లికార్జున, శ్రీనివాసులురెడ్డి, ఉపసర్పంచి ఆనంద, వైకాపా మైనార్టీ నాయకుడు రహంతుల్లా, విద్యాకమిటి ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షుడు సూరియాదవ్, శివరామరెడ్డి, నల్లబండ్ల వండ్రప్ప, సురేష్, సంజీవ్‌కుమార్, నాగయ్య, ఖశింపీర, బీమరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు హాజరయ్యారు.

## వందేళ్ళు వర్ధిల్లండి : బండి క్రిష్టప్ప

**డి.హిరేహాళ్ అక్టోబరు 18 ప్రభాతవార్త**



వధూవరులను ఆశీర్వదిస్తున్న బండి దంపతులు

పెళ్ళి నూరేళ్ళ పంట అలాంటి మీ కొత్త జీవితంలో మీ పవిత్ర బంధం వందేళ్ళు వర్ధిల్లాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆయన సతీమణి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన బుధవారం రాయదుర్గం మండలం చదం గ్రామంలో వద్ద వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన మండల వారి సిద్దమ్మ, తిప్పేస్వామి ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు హరీష్‌కుమార్ మిత్రులతో హాజరై నూతన దంపతులు దీవించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం లక్ష్మీనారాయణ హామాలీ యూనియన్ ఉపాధ్యక్షులు నాగరాజు, ఇతర సభ్యులు ఆయన వెంట ఉన్నారు.

## చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటి



భవిష్యత్తుకు గ్యారెంటితో ఇంటింటికి తెదేపా నాయకులు

**డి.హిరేహాళ్ అక్టోబరు 18 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తోనే భవిష్యత్తుకు గ్యారెంటి అంటూ తెదేపా నాయకులు కార్యకర్తలతో కలసి భవిష్యత్తుకు గ్యారెంటి-ఇది బాబు గ్యారెంటి కార్యక్రమంతో తెదేపా నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నారు. బుధవారం డి.హిరేహాళ్ మండలం కేంద్రంలో తెదేపా నాయకులు ఇంటింటికి తిరిగి చంద్రబాబు చిత్రపటం ఉన్న భవిష్యత్తుకు గ్యారెంటి-ఇది బాబు గ్యారెంటి అంటు బాబు ప్రమాణ పత్రంలోని అంశాలను వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పనిలో పనిగా అధికార వైకాపా చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపి ఆయన అనారోగ్యానికి కారకులయ్యారని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా కు అండగా నిలచి సమర్థవంతమైన సుపరిపాలనకు అండగా నిలిచి చంద్రబాబు ను మరోమారు ముఖ్య మంత్రినిచేసి నవ్యాంధ్ర నిర్మాణానికి చేయూతనివ్వాలని వారు ఈ సందర్భంగా ప్రజలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎన్.పుష్పావతి, మండల తెదేపా మాజీ కన్వీనర్ మాకాశి వెంకటేశులు, నాయకులు తిప్పేస్వామి, కనిగిరి వన్నూరుస్వామి, శివకుమార్, వెంకటేశులు, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాలంకరణలో అమ్మవారు



**డి.హిరేహాళ్ అక్టోబరు 18 ప్రభాతవార్త**

డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని కాళమ్మ వీధిలో వెలసిన శ్రీరామలింగ చౌడేశ్వరీదేవి అమ్మవారు నవరాత్రుల్లో భాగంగ నాలుగవ రోజు బుధవారం ప్రత్యేకాలంకంరణలలో భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జామునే ఆలయ కమిటీ సభ్యులు వీరశేఖరప్ప తదితరుల ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని ప్రత్యేక నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహామంగళారతి లాంటి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రులను పురస్కరించుకుని అమ్మవారి ఆలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పండితులచే దేవీ పురాణం చదివంఇచారు. నవరాత్రులు ముగిసేదాకా ప్రతి రోజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## రోడ్డు మరమ్మతు పనులు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

పట్టణంలోని రిలయన్స్ పెట్రోల్ పంపు నుండి గురునాథ్ థియేటర్ వరకు బుధవారం రోడ్డు మరమ్మతు, వెడల్పు పనులు మొదలయ్యాయి. హిందూపురం



రోడ్డు మరమ్మతు పనులు చేపడుతున్న దృశ్యం

పట్టణంలోని పాండురంగనగర్‌కు చెందిన కట్టా శ్రీఆద్య ఇదే రోడ్డులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన క్రమంలో దీనిని దృష్టిలో వుంచుకుని ప్రమాదాలు నివారించేందుకు వైసిపి నాయకులు వేణురెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు చేసి గుంతలను పూడ్చి పనులు చేపట్టారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా రోడ్డు వెడల్పు చేసి గుంతలు పూడ్చారు.



ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న ఎస్ఐ

## పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్‌పి

**చిలమత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

చిలమత్తూరు పోలీసుస్టేషన్‌ను బుధవారం జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగాధర్ ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎస్‌పి పలు రికార్డులను పరిశీలించి మండలంలోని శాంతి భద్రతలు, వివిధ అంశాలపై ఆరా తీశారు.

## కాణిపాకం ఆలయ బోర్డు మెంబర్‌గా రవీంద్రుడు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



ప్రమాణస్వీకారం అనంతరం రవీంద్రను సన్మానిస్తున్న దృశ్యం

కాణిపాక శ్రీవరసిద్ధి వినాయకుని ఆలయ కమిటీ బోర్డు మెంబర్‌గా హిందూపురం పట్టణానికి చెందిన ఎల్ఐసి రవీంద్రుడు బుధవారం కాణిపాకం ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి హిందూపురం మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ బలరామి రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రవీంద్రుడుని శాలువాతో సన్మానించారు. హిందూపురం పట్టణానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నపూర్ణదేవిగా దుర్గామల్లేశ్వరి







వివిధ రూపాల్లో దరన్శమిస్తున్న అమ్మవారు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని నంది కూడలి వద్ద వెలసిన శ్రీదుర్గా మల్లేశ్వరి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా వాసవిమాత ఆలయంలో శ్రీశక్తి మురుగన్‌గా దర్శనమిచ్చారు. లింగంపల్లిలోని యల్లమ్మదేవి ఆలయంలో యల్లమ్మ అమ్మవారు శాఖాంబరిదేవిగా దర్శనమిచ్చారు. పట్టణంలోని గాయత్రి ఆలయంలో అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాల్లో నవరాత్రుల్లో భాగంగా వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చి రైతాంగాన్ని కాపాడండి



నాగభూషణం

**తాడిమర్రి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

అనంతపురం, పుట్టపర్తి జిల్లాలో తీవ్ర కరువు ఏర్పడిన దృష్ట్యా రైతుకలు ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వాలని సర్పంచుల సంఘం అధ్యక్షులు నిడిగల్లు గోనుగుంట్ల నాగభూషణం విజ్ఞప్తి చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల వర్షాధార పంటలైన పలు రకాల వాణిజ్య పంటలకు నీరు సరిపడా రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. అలాగే డ్రిప్ సౌకర్యాలను మరింత మెరుగు పర్చాలని, అనేక మంది డిడిలు కట్టి డ్రిప్ కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఇవ్వడం లేదన్నారు. వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ధనలక్ష్మి మాతగా కన్యకా పరమేశ్వరి

**తాడిమర్రి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



నవరాత్రి సందర్భంగా బుధవారం కన్యకా పరమేశ్వరి దేవికి ధనలక్ష్మీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యాన్ని ఆలయ కమిటీ వారు కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి పూజలు గావించారు. ధనలక్ష్మీదేవి సహస్రనామార్చన, కుంకుమార్చన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## డ్రైనేజిలో చెత్తాచెదారం తొలగింపు



పేరుకపోయిన చెత్తను తొలగిస్తున్న దృశ్యం

**విడపనకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

మండలంలోని పాల్తూరు గ్రామంలో బుధవారం సర్పంచు బ్యాలారాణి, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ ఆధ్వర్యంలో కొత్త పోలీసుస్టేషన్ నుండి హావళిగి రస్తా వరకు డ్రైనేజిలో పేరుకపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. చాలా కాలంగా పేరుకపోయిన చెత్తను తొలగించడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షణ్ముఖగౌడ్, నల్ల సుంకన్న, ఎంపిటిసి వెంకటేశులు, శివ, డిష్ వెంకటేశులు, పుండుకూరు గంగన్న, సిద్ధిరాం, శర్మాస్, దాసర రోగన్న, బడిరప్ప గారి నాగరాజు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి యుటిఎఫ్ నిరవధిక దీక్షలు

**పుట్టపర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



దీక్షలకు అనుమతి కోరుతూ వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

సిపిఎస్, జిపిఎస్‌ల రద్దు కోరుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న డిమాండ్‌తో గురువారం నుండి యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షలు చేపట్టనున్నట్లు ఆ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం వారు ఈ దీక్షలకు అనుమతి కోరుతూ పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు వినతిపత్రం సమర్పించారు. గురువారం ఉదయం 10 గంటల నుండి జిల్లా కేంద్రాల్లో జిల్లా నాయకత్వం, 20వ తేదిన తాలూక, డివిజన్ కేంద్రాల్లో డివిజన్ మడలాల నాయకత్వం, ఉపాధ్యాయులు దీక్షకు కూర్చోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా కార్యదర్శి కందుకూరి శివశంకర్, నాయకులు లక్ష్మీనారాయణ, బాబులు పాల్గొన్నారు.

## లక్కీ డిప్ ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు

**ధర్మవరం,అక్టోబర్ 18,ప్రభాతవార్త**



లక్కి డిప్ అందిస్తున్న దృశ్యం

ధర్మవరం ఆర్టీసి డిపో నందు పావగడ డిపో బస్సులో ఏర్పాటు చేసిన లక్కీ డిప్ బాక్స్ ద్వారా ప్రథమ, ద్వీతియ ప్రయాణి కులను ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో ప్రథమ విజేత ఎగువపల్లి నబి రసూల్, ద్వితీయ విజేత ధర్మవరం పట్టణానికి చెందిన నాగరాజులకు ఆగ్రో ఏజెన్సీ యజమాని మల్లికార్జున సహకారంతో డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిసి డిఫో మేనేజర్ మాట్లాడుతూ ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం చేసి ప్రమాదాలకు గురికావద్దన్నారు.ఆర్టిసి బస్సులో ప్రయాణం సురక్షితంగా గమ్యానికి చేరుస్తుందని,ఆర్టిసి బస్సులో ప్రయానించే ప్రతి ప్రయానికిడికి లక్కీ డిప్ ద్వారా ఇలాంటి బహుమతులు అందుకోవాలని ప్రయానికులకు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి ట్రాఫిక్ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్,ఆఫీస్ సూపరిండెంట్ ప్రేమ్ కుమార్,యూనియన్ నాయకులు నాగార్జునరెడ్డి,ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

**పుట్టపర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యంను చూపుతున్న పోలీసులు

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలలో సెబ్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పోలీస్ కార్యాలయం అధికార వర్గాలు తెలిపాయి. హిందూపురం సెబ్ స్టేషన్ పరిధిలో సింగిరెడ్డిపల్లి క్రాస్‌లో ముద్దాయిని అరెస్ట్ చేసి 30 కర్ణాక టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ధర్మవరం సెబ్ స్టేషన్ పరిధిలో బుద్ధారెడ్డిపల్లి నందు ఒక ముద్దాయిని అదుపులోకి తీసుకొని 20 కర్ణాటక మద్యం టెట్రాపాకెట్లను, కదిరి సెబ్ స్టేషన్ పరిధిలోదాడులు నిర్వహించి బత్తలపల్లి తాండా, కదిరి మండలంలో నాటుసారీ తయారీకి ఉపయోగించి 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వం చేసినట్లు తెలియజేశారు. నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## దసరా ఉత్సవాలు ప్రారంభం

**పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



యజ్ఞం నిర్వహిస్తున్న వేదపండితులు

ప్రశాంతి నిలయంలో వేదపండితుల పర్యవేక్షణలో వేదపురుష సప్తాహ జ్ఞాన యజ్ఞంతో దసర వేడుకలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ యజ్ఞంలో ప్రారంభించడంతో ఈ నెల 24వ తేది వరకు ప్రశాంతి నిలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రతిరోజూ యజ్ఞంతో పాటు భజనలు, ఆధ్యాత్మి బోధనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరగ నున్నాయి. దసరా ఉత్సవాలు పురస్కరించుకొని ప్రశాంతినిలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఇప్పటికే దేశవిదేశాల నుండి సత్యసాయి భక్తులు పుట్టపర్తికి చేరుకున్నారు. దసరా ఉత్సవాలు ఈ నెల 24వ వరకు జరగ నుండగా, పుట్టపర్తిలోనే ఉండి ఉత్సవాలు జరిగే వరకు ఇక్కడే ఉండనున్నారు. అందుకు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అన్ని సదుపాయాలు పూర్తిచేశారు.

## ప్రజల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం



ఆరోగ్య కిట్లను పంపిణి దృశ్యం

**అమరాపురం,అక్టోబర్ 18,ప్రభాతవార్త**

మండల పరిధిలోని హేమావతి పంచాయితీ గుణెహళ్ళి గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కార్యక్రమం జరిగింది.ఇందులో అమరాపురం మండలం జడ్పిటిసి సభ్యులు స్వారక్క నరసింహామూర్తి,ఎంపిపి ఈరన్న,వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, ఎంపిడిఓ మునిస్వామి,తహాశీల్దార్ రమేష్ బాబు కార్పోరేషన్ డైరెక్టర్ గగన,జేసియస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి,సర్పంచ్ తిప్పేస్వామి, ఎంపిటిసి జయరామ్,రేషన్ షాఫ్ డిలర్ నంజుండ కళ్యాణ్,దేవాలయం ఛైర్మన్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిపి ఈరన్న మాట్లాడుతూ ప్రజల కోసం సచివాలయ పరిధిలో ఆరోగ్య పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోని ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టారని ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు,వార్డు మెంబర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశావర్కర్లు,అంగన్వాడి సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమంతనపల్లిలో వైద్య శిబిరం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అమరాపురం,అక్టోబర్ 18,ప్రభాతవార్త**

మండల పరిధిలో హనుమంతనపల్లి గ్రామం నందు డాక్టర్ భార్గవ్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు.విష జ్వారాల కారణంగా పాత లింగప్ప కుమారుడు రుషి 5 సంవత్సరముల కుమారుడు మృతి చెందడం విధితమే.ఈ సందర్భంగా హనుమంతనపల్లి యందు ప్రత్యేకంగా వైద్య శిభిరాలు నిర్వహించి వివిధ రోగాలతో భాదపడుతున్న దాదాపు 40 మందికి వైద్య చికిత్స నిర్వహించారు.మలేరియా సబ్ యూనిట్ అధికారి షమీ ఉల్లా,ఎంపిహెచ్ఈఓ ఉమాపతి సమక్షంలో ప్రజలకు దోమల ద్వారా వ్యాప్తి చెందే రోగాలతో పాటు వాతవరణ మార్పుల ద్వారా వచ్చే రోగాలపై అవగాహన కల్పించారు.అనంతరం పాతలింగప్ప కుటుంబాన్ని పరామర్శించి అబ్బాయికి జ్వరం ఎప్పుడు వచ్చింది ఎక్కడ చూపించారు అనే దానిపై వివరాలు సేకరించారు.ఈ కార్యక్రమం నందు కాలనిలోని అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను సందర్శించి బ్లీచింగ్ వేయడంతో పాటు ఇంటి వద్ద పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు తెలియ జేశారు.

## నేడు ఆర్ఎంపి డాక్టర్లతో సమావేశం

**అమరాపురం,అక్టోబర్ 18,ప్రభాతవార్త**

అమరాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం మండలంలోని ఆర్ఎంపి డాక్టర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ భార్గవ్,డాక్టర్ అంబరీష్ బాబులు తెలిపారు.ముఖ్యంగా ఆర్ఎంపి డాక్టర్లు పాటించాల్పింసి పలు సూచనలు,సలహాలపై ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తప్పక ప్రతి ఒక్కరూ హాజరుకావాలని వారు కోరారు.




E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

**AUTHORISED DEALERS: RAYALSEEMA: SRI DURGA:** (ANANTHAPUR) CALL: 9573488873. **MSA:** (KURNOOL) CALL: 9100907770. **BHARGAVI:** (TIRUPATI) CALL: 9248709123. **VISHNU:** (TIRUPATI) CALL: 8008080852. **E-OUTLET: BHARGAVI:** (CHITTOOR) CALL: 9248709123, (MADANAPALLY) CALL: 9248709123. **MSA:** (CUDDAPAH) CALL: 9848876006, (NANDYAL) CALL: 6309949735. **SRI DURGA:** (HINDUPUR) CALL: 9573688815.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. All Loans & schemes are under the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.